RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 95 | ఆదివారం, మే 12, 2024 | పేజీలు : 4

### మోడీకి 75 ఏళ్లు వచ్చినా ఆయనే పిఎంగా ఉంటారు: అమిత్ షా

హైదరాబాద్: త్వరలో ప్రధాని నరేంద్ర మోడీకి 75 ఏళ్లు వస్తాయని, ఆయన స్థానంలో తర్వాతి ప్రధాని ఎవరంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లేవనెత్తిన ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా తయారయింది. దీనికి కేంద్ర మంత్రి అమిత్ షా శనివారం స్పష్టీకరణ ఇచ్చారు.

"మోడీజీకి 75 ఏళ్లు వచ్చినా ఆయనను మార్చే ప్రసక్తే లేదు. దీనిని నేను స్పష్టం చేస్తున్నాను" అని అమిత్ షా హైదరాబాద్ లో ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ లో స్పష్టం చేశారు.

## నా గుండెల్లో తెలంగాణ ఉంటది...

# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటడు : కేసీఆర్



హైదరాబాద్ : నా గుండెల్లో తెలంగాణ ఉంటది.. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటడు అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పష్టం చేశారు. గెలుపోటములు పక్కన పెడితే కేసీఆర్ ఈజ్ డెఫినెట్లీ ఎవెూషన్ ఆఫ్ తెలంగాణ. వంద శాతం కేసీఆర్‌కు ఆ బాండేజ్ ఉంటదని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ సమాధానం ఇచ్చారు. కేసీఆర్ ఈజ్ ద హిస్టరీ ఆఫ్ తెలంగాణ. కేసీఆర్ తెలంగాణకు ఉన్న బంధం అది. దిక్కు దివానా లేనప్పుడు నా పదవులు నా రాజకీయ భవిష్యత్‌ను ఫణంగా పెట్టినా తెలంగాణ కోసం ఎంత కష్టపడ్డానో తెలంగాణ ప్రజలకు తెలుసు. నా గుండెల్లో తెలంగాణ ఉంటది.. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉంటడు. గెలుపోటములు పక్కన పెడితే కేసీఆర్ ఈజ్ డెఫినెట్లీ ఎమోషన్ ఆఫ్ తెలంగాణ. వంద శాతం కేసీఆర్‌కు ఆ బాండేజ్ ఉంటది. కేసీఆర్‌ను గిల్లి పడేస్తాం అనుకుంటే వాడు పిచ్చోడు అయితడు తప్ప తెలంగాణ ప్రజలు కారు అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

**హైదరాబాద్‌ను కాపాడుకుంటాం..**

హైదరాబాద్ రెండో రాజధాని అయితే బాగుంటుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే లాంటి వ్యక్తి మాట్లాడం అంటే.. అంతకంటే దురదృష్టం ఇంకోటి ఉండదు. ఇన్ని రోజులు ఢిల్లీకి పోయిన ఆయన.. నాకు హైదరాబాద్ దగ్గరైతదని చెప్పి హైదరాబాద్ గొంతు కోస్తమంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరు. ఖర్గే లాంటి వ్యక్తి కూడా హైదరాబాద్ రెండో రాజధాని కావాలని అంటుండంటే వీళ్ల ఎవరు వచ్చినా హైదరాబాద్‌ను దెబ్బ కొడుతారు అని అర్థమైతుంది. హైదరాబాద్ మనది మన సొంతం. దాన్ని అట్ల పోనివ్వం. అటువంటి విచ్చివాళ్లకు ఇక్కడ స్థానం ఇవ్వకూడదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**నా జాతీయ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తా..**

జాతీయ రాజకీయాల్లోకి రావాలని చెప్పి బీఆర్ఎస్ పార్టీ పేరు మార్చాం.. ఆ ప్రయత్నం చేశాం. మహారాష్ట్రలో కార్యక్రమాలు చేపట్టాం. అక్కడ్నుంచి వచ్చిన కొంత మంది నాయకులు.. అక్టోబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. మీ పేరు చెప్పుకుని మేం గెలుస్తాం. మా దగ్గర మార్పు రావాలి. మీ ప్రభుత్వంలో అమలైన పథకాలు రావాలని ప్రజలు కోరుతున్నారు. మిమ్మల్ని తీసుకురావాలని కోరుతున్నారు. మా దగ్గర భయంకరమైన అనిశ్చితి ఉందన్నారు. నా జాతీయ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తాను. అనుమానం లేదు. ఎన్నికల తర్వాత అందరితో చర్చించి ప్రాంతీయ శక్తుల ఐక్యతకు కృషి చేస్తాను. నా తెలివితేటలను రంగరించి అన్ని ప్రయత్నాలు చేస్తాను. ఇప్పటికే చాలా మందితో మాట్లాడుతున్నాను. అందరం కలిసి ప్రత్యామ్నాయం రూపొందిస్తాం అని కేసీఆర్ తెలిపారు.

**సన్ ఫ్లవర్ మాదిరి వారంతా పవర్ ఫ్లవర్స్..**

నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక చాలా దుర్మార్గాలు జరుగుతున్నాయి. ఈ సన్ ఫ్లవర్ గ్యాంగ్ ఎక్కువగా తయారైంది. పొద్దు తిరిగినట్టు తిరుగుతారు. ఇవన్నీ పవర్ ఫ్లవర్స్.. కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కాదు వాళ్ల స్వార్థం కోసం వాళ్ల పైరవీల కోసం వాళ్ల స్వలాభం కోసం పోతున్నారు. అందరు పోలేదు. బీఆర్ఎస్ ఒక మహాసముద్రం 60 లక్షల సభ్యత్వం ఉంది. బీఆర్ఎస్‌ను ఎలిమినేట్ చేస్తామంటే అది అహంకారం. లక్షల రేవంత్ రెడ్డిలు వచ్చినా వెంట్రుక మందం ఫరాక్ పడదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

## రుణమాఫీ ఏ ఆగస్టు 15కు..? సర్కార్‌ను నిలదీసిన కేసీఆర్

హైదరాబాద్ : రైతుల రుణమాఫీపై రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిలదీశారు. ఏ ఆగస్టు 15కు మాఫీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. డిసెంబర్ 9న పదిన్నర గంటలకు రుణమాఫీ చేస్తా అన్నాడు రేవంత్ రెడ్డి. చాలా బాధాకరం అనిపిస్తుంది.. సీఎం మాట్లాడాల్సిన మాట కాదు అది. ఆయన ధైర్యమా.. అర్భకత్వామా.. తెలివి తక్కువతనమా అనేది అర్థం అయితలేదు. ఒక సంవత్సరం దోపిడీని ఆపేస్తే రూ. 40 వేల కోట్లు రుణమాఫీని ఎడమ చేతితో మాఫీ చేస్తాను అంటుండు రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో చూశాను. ఒక వ్యక్తి మూర?త్వానికి అవధులు ఉంటాయి. మీడియా ముందు ఒళ్లు మరిచి మాట్లాడకూడదు. ఇది సోషల్ మీడియా యుగం. జాగ్రత్తగా మాట్లాడాలని కేసీఆర్ హెచ్చరించారు. ఏ ఊరుకు పోతే ఆ దేవుని మీద ఒట్టు పెట్టుకోవడం అలవాటు అయిపోయింది. రైతు రుణమాఫీకి డిసెంబర్ 9 పోయింది. ఇప్పుడు ఆగస్టు 15 అని అంటుడు. మరి తెలివిగా ఏ ఆగస్టు 15 చెప్పడం లేదు. అర్థమైతలేదు. వచ్చే ఏడాది ఆగస్టు అంటే అప్పుడు ఏం చేయాలి. బస్సు యాత్ర చేస్తున్నప్పుడు మధ్యాహ్నం సమయంలో చాలా మంది రైతులు కలిశారు. రైతుల అడ్వాన్స్‌గా అనుమానం వ్యక్తం చేశారు. ఏ ఆగస్టు అని అడిగారు అని కేసీఆర్ గుర్తు చేశారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ ప్రభుత్వం రావడమే మాకు శాపంగా మారిందని రైతులు భావించారు. రైతు భరోసా, రుణమాఫీ లేదు. ఒట్లు పెట్టుకోవడం పెద్ద జోక్ అయిపోయింది.

## మోడీకి రిటైర్ అయ్యే టైమ్ వచ్చింది..

# తదుపరి ప్రధాని ఎవరు?

న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అర్విండ్ కేజ్రీవాల్ శనివారం భారతీయ జనతా పార్టీ (బిజెపి)పైన, ప్రధాని నరేంద్ర మోడీపైన తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన తరువాత జైలులో నుంచి విడుదల అయిన మరునాడు శనివారం ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో కేజ్రీవాల్ ప్రసంగించారు. 'మీ ప్రధాని అభ్యర్థి ఎవరు కాబోతున్నారని ఇండియా కూటమి పార్టీలను బిజెపి అడుగుతూ ఉంటుంది. నేను కాషాయ పార్టీని వారి ప్రధాని అభ్యర్థి ఎవరని అడుగుతున్నా' అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 2025 సెప్టెంబర్ 17న 75వ ఏట ప్రవేశిస్తున్నందున ఆయన ఆ ఏడాది రిటైర్ అవుతున్నారా అని కేజ్రీవాల్ అడిగారు. 'ప్రధాని మోడీ సెప్టెంబర్ 17న 75వ ఏట ప్రవేశిస్తారు. 75 ఏళ్లు దాటిన తరువాత పార్టీలో నేతలు రిటైర్ కావాలని ఆయన ఒక నిబంధన పెట్టారు. లాల్ కృష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్రా మహాజన్, యశ్వంత్ సిన్హా రిటైరయ్యారు. ఇప్పుడు ప్రధాని మోడీ సెప్టెంబర్ 17న రిటైర్ కాబోతున్నారా?' అని కేజ్రీవాల్ అన్నారు. 'వారి ప్రభుత్వం కనుక ఏర్పడిన పక్షంలో వారు ముందు యోగి ఆదిత్యనాథ్‌ను వదిలించుకుంటారు. తరువాత అమిత్ షాను దేశ ప్రధానిని చేస్తారు. అమిత్ షా కోసం ప్రధాని మోడీ వోట్లు కోరుతున్నారు. మరి మోడీ గ్యారంటీని అమిత్ షా నెరవేరుస్తారా?' అని ఆప్ చీఫ్ అన్నారు.



# పాకిస్థాన్‌కు అణు బాంబు నిర్వహణ కూడా కష్టమే: మోడీ

భువనేశ్వర్: జూన్ 4 తర్వాత కాంగ్రెస్ కు ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా ఉండకుండా 50 స్థానాల కంటే తక్కువ బలమే ఉండగలదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒడిశాలోని కంధమల్ లోక్ సభ నియోజకవర్గంలో నిర్వహించన ర్యాలీలో ఆయన నేడు ప్రసంగించారు. ఎన్డిఏ 400కు పైగా సీట్లను గెలువబోతోందని, బిజెపి ఇదివరకటి తన రికార్డులను కూడా అధిగమించగలదని అన్నారు. "నా మాటను రికారుగా ఉంచుకోండి" అని మోడీ అన్నారు. "షెహజాదా రాహుల్ గాంధీ ప్రతి రోజు ఏదో ఓ ప్రకటన చేస్తూనే ఉన్నారు. ప్రతిపక్షానికి కావలసినంత సంఖ్యా బలం కూడా కాంగ్రెస్ కు ఇవ్వకూడదని దేశం నిర్ణయించుకున్నది. కాంగ్రెస్ కు 50 కంటే తక్కువ సీట్లే వస్తాయి. అది మీరు జూన్ 4న చూస్తారు" అని మోడీ తెలిపారు. కాన్పూర్ ర్యాలీలో రాహుల్ గాంధీ "జూన్ 4 తర్వాత మోడీ ప్రధానిగా ఉండబోరు" అన్న మరునాడే మోడీ పై విధంగా అన్నారు. అటల్ బీహారీ వాజ్ పేయి ప్రధానిగా ఉన్నప్పుడు భారత్ పొక్రాన్ లో న్యూక్లియర్ టెస్ట్ చేసింది.





## ఆర్‌టీసీ ఉద్యోగులు

# టీషర్ట్, జీన్స్ వేసుకోవద్దు

### ఇకపై డ్యూటీలో టీషర్ట్, జీన్స్ వేసుకోవద్దని ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాలు

హైదరాబాద్,మే11:

ఆర్టీసీ ఉద్యోగులు డ్యూటీలో టీషర్ట్స్,జీన్ వేసుకోవద్దని టీఎస్ ఆర్‌టీసీ ఎండి సజ్జ నార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఆర్‌టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఖాకీ యూనిఫామ్ ధరిస్తు న్నారు. మిగతా ఉ ద్యోగులకు డ్రెస్ కోడ్ లేకపోవడంతో క్యాజువల్స్‌లోనే కార్పొరేషన్, డిపోలకు విధులకు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక నుంచి ఆర్‌టీసీ ఉద్యోగులందరూ డిగ్నిటీగా ఉండేందుకు ఫార్మల్స్, యూనిఫామ్‌లో రావాలని ఎండీ సజ్జనార్ సూచించారు.

## కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి వెనుకబడింది: సిఎం రేవంత్

పాలమూరు–రంగారెడ్డి ప్జాజెక్టుకు జాతీయ హెూదా అడిగినా కేంద్రం ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. రంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం అన్నారు. జిల్లాలో తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జనజాతర సభలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ పడావు పెట్టిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్ అడిగితే బీజేపీ ఇవ్వలేదని.. బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు. రైతు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



# ఓటేద్దాం..చలో చలో...



- ఓటేసేందుకు బయలుదేరిన నగరవాసులు
- విజయవాడ హైవేపై వాహనాల రద్దీ
- భారీగా ధరలు పెంచేసిన ప్రైవేట్ ట్రావెలర్స్
- బస్సుల కోసం కిటకిటలాడి బస్టాండ్లు

హైదరాబాద్, మే11: హైదరాబాద్‌లో వివిధ ఉద్యోగాలు, ఉపాధి కోసం వచ్చి స్థిరపడ్డవారు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. శనివారం నుంచి మూడు రోజులు సెలవులు కావడంతో సొంతూళ్లకు వెళ్లారు. దీంతో విజయవాడ హైవే వాహనాలతో రద్దీగా మారింది. మే13న పోలింగ్ కావడం, వరుసగా మూడు రోజులు సెలవులకారణంగా ప్రజలంతా సొంతూళ్ల బాట పట్టారు. వీకెండ్‌తో పాటు సోమవారం పోలింగ్ నేపథ్యంలో తెలుగు ప్రజలు పల్లెలకు వెళ్లేందుకు పెద్ద సంఖ్యలో బస్టాండ్లకు చే రుకుంటున్నారు. ఏపీలో ఓట్ల పండుగ మొదలు కానుంది. ఎన్నికల వేళ అక్కడ తమ ఓటు హక్కు విని యోగించుకునేందుకు హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లు భారీగా తరలివెళ్తున్నారు. ఉద్యోగ, ఉపాధి కోసం ఇక్కడ ఉండి ఐదేళ్లకోసారి తమకు ఇష్టమైన నాయకున్ని ఎన్నుకునేందుకు ఉత్సాహంగా సొం తూళ్లకు కదులుతున్నారు. ఈ క్రమంలో చాలా మంది ఓటర్లు ప్రత్యేక బస్సులు, రైళ్లలో ఊర్లకు చేరు కుంటుండగా.. ఇంకొందరు తమ సొంత వాహనా ల్లోనే స్వస్థలాలకు బయలుదే రారు. దీంతో హైదరా బాద్-విజయవాడ హైవేపై రద్దీ నెలకొంది.

## సంపాదకీయం

# ఎన్నికలకు అంత కాస్టినా

లోక్‌సభకు ఏడు దశలలో జరుగుతున్న ఎన్నికలలో దాదాపు 49.70 కోట్ల మంది స్త్రీ, 47.10 కోట్ల మంది పురుషులతో కలిపి మొత్తం 96.80 (దాదాపు ప్రపంచ జనాభాలో పది శాతం, 27 ఐరోపా సభ్యదేశాల ఉమ్మడి జనాభా కన్నా అధికం)ఓటర్లు పాల్గొననుండడం ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల వేడుక అనవచ్చు. 140 కోట్ల దేశ జనాభాలో దాదాపు 69% ఓటర్లున్నారు. 44 రోజుల పాటు ఏడు దశలలో కొనసాగే ఈ ఎన్నికలలో మొదటి దశలో 102 నియోజకవర్గాలలో ఏప్రిల్ 19న ప్రారంభమై వరుసగా ఏప్రిల్ 26న 89 నియోజకవర్గాలలో, మే 7న 94 నియోజకవర్గాలలో, 13న 96 నియోజకవర్గాలలో, 20న 49 నియోజకవర్గాలలో, 25న 57, జూన్ 1న 57 నియోజకవర్గాలలో ఏడవ దశతో ముగుస్తాయి. దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే 543 మంది లోక్‌సభ సభ్యుల కోసం ఎన్నికలు నిర్వహించడం అత్యధిక ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. 2019లో అర్హులైన ఓటర్లు 91.20 కోట్లు కాగా, 2024లో అది 96.80 కోట్లకు చేరింది. అర్హత కలిగిన ఓటర్ల సంఖ్య పెరుగుదల, కాలానుగుణంగా సాంప్రదాయ ప్రచార పద్ధతులతో పాటు సామాజిక మాధ్యమాలను ఆశ్రయించడం ఎన్నికల నిర్వహణ ఖర్చుల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా పేర్కొనవచ్చు. అధికారులు, సాయుధ సిబ్బందిని మోహరించడం నుండి పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు కొనుగోలు చేయడం, ఇండెలిబుల్ ఇంక్ వంటి ఇతర అవసరమైన పరికరాలను కొనుగోలు చేయడం, ఓటు హక్కు గురించి అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడంలాంటి వాటిపై భారత ఎన్నికల సంఘం భారీగా ఖర్చు పెడుతుంది.ఇండియన్ ఎక్స్‌ప్రెస్' వెల్లడించిన సమాచారం ప్రకారం 2019లో 32 జాతీయ, రాష్ట్ర పార్టీలు ఉమ్మడిగా ఖర్చు చేసిన రూ. 2,994 కోట్లలో, రూ. 529 కోట్లను నేరుగా తమ తమ అభ్యర్థులకు అందించాయి. 2009 ఎన్నికలలో ఆరు జాతీయ పార్టీలకు చెందిన 388 లోక్‌సభ సభ్యులు రూ.14.20 కోట్లు అందుకున్నట్లు, 2014 ఎన్నికలలో ఐదు జాతీయ పార్టీల నుండి గెలుపొందిన 342 అభ్యర్థులు ఉమ్మడిగా రూ.75.60 కోట్లు అందుకున్నట్లు తమ డిక్లరేషన్ పత్రాలలో వెల్లడించినట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫారమ్స్ తెలిపింది.భారీ స్థాయిలో ఎన్నికల నిర్వహణకు వ్యయప్రయాసలతో పాటు ఖచ్చితమైన ప్రణాళిక అవసరం. 2019లో రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా, స్వాతంత్ర్యానంతరం అక్టోబర్ 25, 1951 నుండి ఫిబ్రవరి 21, 1952 వరకు 68 దశల్లో దేశంలో జరిగిన మొట్టమొదటి ఎన్నికలకు రూ. 10.45 కోట్లు, 2014 ఎన్నికలకు రూ.3,870 కోట్లు ఖర్చయినట్లు ప్రభుత్వం తెలిపింది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ప్రభుత్వం రూ. 50,000 కోట్లు వెచ్చించినట్లునట్లు సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ నివేదించింది. ఈ లెక్కన 2024 ఎన్నికలకు దాదాపు ఒక లక్షా ఇరవై వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఇందులో 20% ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం, మిగతా 80 శాతం వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారం కోసం ఖర్చు పెడతారని ఫస్ట్ పోస్ట్ సంస్థ తెలిపింది.1951లో ఒక్కో ఓటర్ కోసం కేవలం 6 పైసలు వ్యయమవగా 2014లో అది రూ.46కి పెరగడం పెరుగుతున్న ఆర్థిక భారాన్ని సూచిస్తుంది. సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ ఎన్ భాస్కరరావు బ్లూమ్‌బెర్గ్‌తో మాట్లాడుతూ ఎన్నికల ఖర్చులో ఎక్కువ భాగం సామాజిక మాధ్యమాల ప్రచారానికి కేటాయిస్తున్నట్లు చెప్పారు. భాస్కరరావు అభిప్రాయంతో ఏకీభవిస్తూ కొలంబియా యూనివర్సిటీ లెక్చరర్ సైమన్ చౌచర్డ్ ఓటర్లను ఆకర్షించడానికి రాజకీయ నాయకులు ఖర్చులకు ఏమాత్రం వెరవక వినూత్న పోకడలను ఆశ్రయిస్తున్నారన్నారు. విజయమే లక్ష్యంగా అభ్యర్థులు ఓటర్లకు డబ్బులు ఎరవేయడం, బహుమతులు ఇవ్వడంతో పాటు విభిన్న రకాల వస్తువులతో ప్రచారం చేస్తుండడంతో అవి విక్రయించే వ్యాపారులు కూడా లబ్ధి పొందుతున్నారు అని అన్నారు.ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికలు పూర్తయినప్పటి నుండి ఇవిఎంల సేకరణ, నిర్వహణ వ్యయం గణనీయంగా పెరిగింది. ఎన్నికల తర్వాత తొలి బడ్జెట్‌లో కేంద్రం ఇందుకుగాను రూ. 25 కోట్లు కేటాయించగా ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్‌లో, ఇవిఎంల కోసం తొలుత రూ. 1,891.8 కోట్లు, తదుపరి శీతాకాల సమావేశాల్లో రూ. 611.27 కోట్ల గ్రాంట్‌ల కోసం అదనపు డిమాండ్‌ను ప్రవేశపెట్టింది. పాలనాపరంగా ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బందికి వేతనాలతో పాటు వాలంటీర్లకు పారితోషికం, శిక్షణా తరగతులకు హాజరయ్యే వారికి కరువు భత్యం, ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు.సున్నితమైన పోలింగ్ బూత్‌ల వద్ద అవకతవకలు జరగకుండా సజావుగా పూర్తి పారదర్శకంగా జరిగేందుకు వీడియో రికార్డింగ్ చేయడం, ఎన్నికల అనంతరం ఇవిఎంలకు పకడ్బందీగా సీళ్లు వేసి పూర్తి బందోబస్తుతో ఎన్నికల లెక్కింపు తేదీ వరకు భద్రతా కేంద్రాలకు తరలించి అక్కడ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం, చివరిగా లెక్కింపు కేంద్రాలకు తరలించి అక్కడ ఓట్ల లెక్కింపు తరువాత ఫలితాలను వెల్లడించి గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రాలను అందచేయడానికి భారీ మొత్తంలో ఖర్చవుతుంది.

## రాహుల్ బాబాకు దేశాన్ని అప్పగిస్తే...

# అధోగతి పాలే

వనపర్తి: కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ బాబాకు దేశాన్ని అప్పగిస్తే అధోగతి పాలు చేస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వనపర్తిలో భారతీయ జనతా పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్ రెడ్డి జూటాకోర్ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అపహాస్యం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాటు అధికారంలో ఉండి 12 లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నీతివంత పాలన సాగిస్తూ అవినీతి లేని నాయకుడిగా దేశం, ప్రపంచం గౌరవిస్తోందన్నారు. అయోధ్యలో 500 ఏళ్లుగా రామ మందిరం నిర్మాణానికి నోచుకోక హిందువులు మానసిక వేదన చెందితే నరేంద్ర మోడీ ఉక్కు సంకల్పంతో దేశంలో ఎక్కడ అల్లర్లు జరగకుండా అందరినీ ఒప్పించి రామ మందిర నిర్మాణం పూర్తి చేసి ప్రారంభానికి అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రారంభానికి రాకుండా హిందూ ధర్మం కలిగిన కాంగ్రెస్ నాయకులకు అడ్డు పడిందని చెప్పారు. హైదరాబాద్ లో రాహుల్ బాబా కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఓవైసీ కోసం పరితపిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు రైతు పెట్టుబడి కింద ఏడాదికి 15,000 రైతుల ఖాతాలో జమ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాట తప్పారని, ధాన్యానికి క్వింటాలుకు 500బోనస్, నిరుద్యోగ యువతకు వారి ఖాతాలో ఐదు లక్షలు జమ చేస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని చెప్పి ఏవీ ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రతి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్కూల్ పెడతామని చెప్పి నేటికీ అతీ గతీ లేదన్నారు. రైతులకు డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ చేస్తానని మొండిచేయి చూపారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అడుగడుగునా కాంగ్రెస్ పార్టీ అవమానం చేయగా, నరేంద్ర మోడీ సారథ్యంలో అంబేద్కర్ జన్మదినాన్ని



గుడ్ గవర్నెన్స్ గా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. 26 జనవరి రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ గా అంబేద్కర్ జన్మస్థలాన్ని అభివృద్ధి చేయడంతో పాటు లండన్ లో ఆయన చదువుకున్న కళాశాలను అభివృద్ధి పరిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నాగపూర్ లో ఆయన పెరిగిన స్థలాన్ని కూడా జీవ భూమిగా నిర్మాణం చేసి 5 పంచ్ కేంద్రాలుగా తీర్థ స్థలాలుగా తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందన్నారు. నాగర్ కర్నూల్ కు అనేక అభివృద్ధి నిధులు ఇచ్చామని కల్వకుర్తి నుంచి కొల్లాపూర్ మీదుగా నంద్యాల వరకు జాతీయ రహదారి విస్తరణకు 820 కోట్లు మంజూరు చేయడంతో పాటు సోమశిల వద్ద కృష్ణా నదిపై ఐకాన్ బ్రిడ్జి నిర్మాణానికి 1100 కోట్లు మంజూరు చేశామన్నారు. అచ్చంపేటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు రూపకల్పన చేశామని చెప్పారు. దేశానికి శాంతితోపాటు గౌరవ మర్యాదలు మరింత పెరగాలంటే నాగర్ కర్నూల్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు ప్రతి ఒక్కరూ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో లోక్ సభ అభ్యర్థి భరత్ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, టి. ఆచారి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎల్ లేని సుధాకర్ రావు, ప్రేమేందర్ రెడ్డి, నాయకులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబి రెడ్డి వెంకట్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బీజేపీ నాయకులు కొత్త కాపు శివారెడ్డి, బీజేపీ వనపర్తి జిల్లా మహిళా మోర్చా అశ్విని రాధ, రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మూల్యం చెల్లించుకోబోతోంది

- ఎక్కడా ప్రజాస్పందన లేకుండా సభల నిర్వహణ - నా రాజకీయ అనుభవంతో చెబుతున్నా..మేం గెలుస్తున్నాం
- కాంగ్రెస్, బిజెపిలకన్నా మాకే ఎక్కువ సీట్లు వస్తాయి - రాష్ట్ర ప్రగతిని పక్కన పెట్టిన సిఎం రేవంత్
- చిల్లర రాజకీయాలతో అభాసుపాలు చేస్తున్నారు - మీడియా సమావేశంలో కెసిఆర్ వెల్లడి

**హైదరాబాద్:** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించబోతోందని, ఆ పార్టీపై ప్రజల ఆగ్రహంతో ఉన్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పాలనలో విఫలం అయ్యారని, చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రాష్ట్రం ఎలా ముందుకు వెళ్లాలో ఆలోచించడం లేదన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఏయే రంగాల్లో ఏం చేయబోతున్నారో చెప్పలేదు. అమూల్య సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వెచ్చిస్తున్నారు. అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి, ప్రతిపక్షంపై విమర్శలు చేశారు. రాష్ట్ర పురోగతి గురించి అసలు మాట్లాడలేదు. ఆ వైఫల్యమే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించబోతోంది. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. అది ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా కనిపిస్తుంది. రాజకీయ అనుభవం తోనే ఇది చెబుతున్నా. అధికారంలో ఉన్న పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ వస్తే, సరూర్‌నగర్ స్టేడియంలో అభాసుపాలయ్యారు. మూడు పార్లమెంట్ నియోజకవర్గాలకు సంబంధించిన జరిగిన సభకు కనీసం మూడు వేల మంది కూడా రాలేదు. సీఎం సభల్లోనూ ఖాళీ కుర్చీలు దర్శన మిచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న చొరవ ఇప్పుడు కనించలేదు. రాష్ట్రం దివాలా తీసిందనే వ్యాఖ్యలు ఏ ముఖ్యమంత్రి చేయడు. అది రాష్ట్రానికి దీర్ఘకాలికంగా ప్రయోజనాలు దెబ్బతీస్తుందని భారాస అధినేత కేసీఆర్ ధ్వజమెత్తారు. అందుకే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు కాటేయబోతున్నారని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని కాటేయడం ఖాయం.. అందులో ఎలాంటి అనుమానం లేదు.. ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 17 రోజుల బస్సు యాత్ర చేపట్టాను. ఆ తర్వాత జనం నుంచి వచ్చిన స్పందనలు, మధ్యాహ్నం సమయంలో జనం ఇచ్చిన సమాచారం ద్వారా తెలుస్తున్నది ఏందంటే ఈ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలను మించి ఎక్కువ స్థానాల్లో బీఆర్ఎస్ అద్భుతంగా గెలవబోతుంది. ఇందులో సందేహం లేదు. ఈ రెండు ప్రభుత్వాల ఆచరణ, అవలంబించిన తప్పుడు విధానాలు ప్రజల్లోకి వెళ్లాయి. వాటిని మేం చెప్పగలిగాం. దాని ఫలితమే బీఆర్ఎస్ అద్భుతమైన విజయం సాధించబోతుంది అని కేసీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అర్భక ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చాలా తప్పులు చేసింది. ఎప్పుడు కానీ ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మారి వేరే ప్రభుత్వం కొలువు దీరినప్పుడు గత ప్రభుత్వం ఏ విధానాలో అవలంబించిందో అంతర్గ సమీక్షలు చేసి మెరుగైన పనితనం చూపించాలి. ఇది సహజంగా కనిపించేదే. భిన్నంగా అసహజమైన పద్ధతుల్లో ఒక పాలసీ లేకుండా, రైతులు, ఇండస్ట్రీ, పవర్, ఇరిగేషన్ సెక్టార్‌ను పక్కన పెట్టి అమూల్యమైన సమయాన్ని చిల్లర రాజకీయాల కోసం వేస్ట్ చేశారు. శాసనసభలో కూడా చిలిపి ప్రయత్నాలు చేశారని అన్నారు. ప్రజలు చాలా ఆగ్రహంతో ఉన్నారు. ఆ ఆగ్రహంతో పార్టీని ముంచేయడం ఖాయం అని కేసీఆర్ అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి మీద కోపంతో తమ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట్ ఆపలేదు కదా..? ఆ రెండు పథకాలకు అదనపు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లామని కేసీఆర్ తెలిపారు. ఈ రెండు పథకాల వల్ల ఎంతో మందికి లబ్ధి చేకూరిందని కేసీఆర్ స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆశించే దృష్ట్యా రాష్ట్రం బాగుందని చెప్పాలి. నేను సీఎం అయ్యాక తెలంగాణ ధనిక రాష్ట్రం అని చెప్పి నిరూపించాను. ధనిక రాష్ట్రమని చెబుతూ ఆ దిశగా పయనిస్తూ అద్భుత విజయం సాధించాను. శాసనసభలో శ్వేతపత్రాలతో తప్పుడు అంకెలు, లెక్కలతో కాలయాపన చేసి భంగపడ్డారు. ఈ ప్రభుత్వం ఏర్పడక ముందు అనేక వ్యవస్థలు చాలా చక్కగా పని చేశాయని కేసీఆర్ పేర్కొన్నారు.నేను సీఎం అయ్యాక హెల్త్ డిపార్ట్‌మెంట్ రివ్యూ చేశాం. ఆరోగ్య శ్రీ వివరాలు చెప్పారు. ఇది రాజవేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రారంభించింది. ప్రజలకు ఉపయోగం ఉందని చెప్పారు. దీన్ని ఇంప్రూవ్ చేయాలంటే ఎంత మనీ అవసరమో తీసుకుని పేరును కూడా మార్చొద్దు అని చెప్పాను. విద్యాశాఖ రివ్యూలో కూడా రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన ఫీజు రియింబర్స్‌మెంట్ గురించి చెప్పారు. మంచి కార్యక్రమం కానీ అవకతవకలు ఉన్నాయన్నారు. వాటిని సరిద్దిద్దాలని చెప్పాను. పథకాన్ని నిలపొద్దు.. అడిషనల్ మనీ తీసుకోవాలని చెప్పాను. ఏ ప్రభుత్వం పెట్టిన కార్యక్రమం కార్యక్రమమే. తెలంగాణ వ్యతిరేకి అయినప్పటికీ కూడా ఆ మహనీయుడు చచ్చి స్వర్గంలో ఉన్నప్పటికీ మంచి పథకం పెట్టిండు అని చెప్పి ఆరోగ్య శ్రీ కార్యక్రమాన్ని అమలు చేశాం. ఈ పథకంలో మరిన్ని రోగాలను యాడ్ చేశాం. మంచి పద్ధతుల్లో కొనసాగిస్తాం అని చెప్పాం. కానీ కాంగ్రెస్ లాగా చెరిపేస్తామని చెప్పలేదు. అది కంటిన్యూ చేశాం.

## అభివృద్ధి కావాలంటే...


# కాంగ్రెస్ గెలవాలి

**: రేవంత్ రెడ్డి**

మెదక్: తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారం చివరిరోజు సీఎం రేవంత్ రెడ్డి పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. మొదట మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రియాంక గాంధీతో పాటు భారీ బహిరంగ సభలో పాల్గొని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని కోరారు. నీలం మధుకు మద్దతుగా పటాన్ చెరులో నిర్వహించిన కార్నర్ షోలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీది విభజించు, పాలించు సిద్ధాంతం అని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రాజేసి రాజకీయాలు చేసి, బీజేపీ సీట్లు నెగ్గే ప్రయత్నం చేస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పటాన్ చెరు మినీ ఇండియా లాంటిదని, ఎన్నో రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి నివసిస్తున్నారని చెప్పారు. పటాన్ చెరు ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నారని, రాజ్యాంగాన్ని సైతం మార్చే యోచనలో బీజేపీ ఉందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వచ్చినా కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా, ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం మాత్రం చేశారని విమర్శించారు.



# జయాపజయాల నిర్ణేత.......!




లోక్‌సభ ఎన్నికల మూడో విడత పోలింగ్ నేడు జరగనున్నది. ఈ మూడో దశ చాలా కీలకమైనది. అధికార, ప్రతిపక్ష కూటములు గెలుచుకున్న లేదా కోల్పోయే నియోజక వర్గాల సంఖ్య మొత్తంగా వాటి జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసే అవకాశం ఎంతైనా ఉన్నది. మంగళవారం 93 నియోజకవర్గాలలో పోలింగ్ పరిపూర్తితో సగానికి పైగా లోక్‌సభ నియోజకవర్గాలు కచ్చితంగా చెప్పాలంటే 238 స్థానాలు ఓటర్లు తమ ప్రతినిధులను ఎన్నుకోవడం పూర్తవుతుంది. మా అంచనా ప్రకారం ఎన్డీఏ ఐదు సంవత్సరాల క్రితం గెలుచుకున్న 111 స్థానాలలో 20ని ప్రస్తుత ఎన్నికల మొదటి రెండు దశల్లో కోల్పోనున్నది. ఈ మూడో దశలో మరో 20 సీట్లను సైతం అది కోల్పోయే అవకాశాలు ఉన్నాయి. నిజంగా ఇదే జరిగితే బీజేపీకి తీవ్ర నష్టం వాటిల్లడం ఖాయం. కొత్త లోక్‌సభలో బీజేపీకి కనీస మెజారిటీ (272) కంటే తక్కువ స్థానాలు మాత్రమే లభిస్తాయి. ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే బీజేపీ, దాని మిత్రపక్షాలు ఈ దశలో అత్యధిక స్థానాలను గెలుచుకుని తీరాలి. ఇది జరిగితేనే బీజేపీ తన ఆధిక్యతను కాపాడుకోగలుగుతుంది. రెండో దశలో వలే మూడో దశలో కూడా, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న చాలా సీట్లను కాపాడుకోవల్సి రావడమే ఎన్డీఏ సమస్య. పోలింగ్ జరగనున్న 93 (బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా గెలిచిన సూరత్‌ను కూడా కలుపుకుంటే 94) సీట్లలో 80 సీట్లు ఎన్డీఏవే కావడం గమనార్హం. అయితే మూడో విడత పోలింగ్ జరగనున్న నియోజకవర్గాలు ఉన్న గుజరాత్ మొదలైనవి ఎన్డీఏకు కంచుకోటలుగా ఉండడం విస్మరింపలేని వాస్తవం. నేడు పోలింగ్ జరగనున్న పది రాష్ట్రాలలో ఎనిమిది బీజేపీ ప్రభుత్వాల పాలనలో ఉన్నాయి. ఈ 94 సీట్లలో, గతంలో కేవలం 12 మాత్రమే గెలుచుకున్న ఇండియా కూటమి ఈసారి మరో 15 సీట్లను కైవసం చేసుకునే అవకాశమున్నది. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు సాధించిన విజయాలే అందుకు నిదర్శనం. ఎన్డీఏ అనుకూలత 80:12 నుంచి 65:27కి తగ్గనున్నది. మూడో దశ ఎన్నికలలో కర్ణాటక ఓటర్ల తీర్పు నిర్ణయాత్మకం కానున్నది. ఈ రాష్ట్రంలో బీజేపీకి తీవ్ర ప్రతికూలతలు ఉండగా, ఇండియా కూటమికి విజయావకాశాలు మెరుగ్గా ఉన్నాయి. పోలింగ్ జరగనున్న 14 స్థానాలలో అత్యధికం ఉత్తర, మధ్య కర్ణాటకలో ఉన్నాయి. వీటన్నిటినీ ఎన్డీఏ కోల్పోయే అవకాశమున్నది. 2019లో ఎన్డీఏ ఈ 14 స్థానాలనూ గెలుచుకున్నదిబీ 2014లో 11 స్థానాలను, 2009లో 12 స్థానాలనూ గెలుచుకున్నది. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ మంచి ఫలితాలను సాధించింది. ఆ ఫలితాల ప్రాతిపదికన చూస్తే ఈ 14 నియోజకవర్గాలలో కనీసం ఏడు స్థానాలలో కాంగ్రెస్ ముందంజలో ఉన్నది. అయితే అంతిమ విజయం కాంగ్రెస్‌నే వరిస్తుందని చెప్పలేము. ఎందుకంటే గత మూడు దశాబ్దాలుగా లోక్‌సభ ఎన్నికలలో, బీజేపీనే విజయం సాధిస్తూ వస్తోంది. అయితే ఈ తడవ బీజేపీకి అటువంటి సానుకూల పరిస్థితి లేదు. ఇందుకు పలు కారణాలు ఉన్నాయి. సిద్దరామయ్య ప్రభుత్వం తన ఎన్నికల హామీలను పూర్తిగా అమలుపరిచింది. ఐదు గ్యారంటీల అమలు ఫలితంగా ముఖ్యంగా మహిళలు ఇతోధిక లబ్ధి పొందారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ వైపే ఓటర్లు మొగ్గు చూపుతున్నారు. గతంలో వలే రాష్ట్ర స్థాయి నాయకులు ఈ జాతీయ ఎన్నికలపై ఉదాసీనత చూపే పరిస్థితి లేదు. ఈసారి కాంగ్రెస్ అభ్యర్థులలో సగం మంది రాష్ట్ర మంత్రుల సమీప బంధువులే. ఇక కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికలలో వలే లోక్‌సభ ఎన్నికలలో కూడా సమైక్యంగా పని చేస్తున్నారు. అయితే బీజేపీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉన్నది. బీజేపీ జాతీయ నాయకత్వం కర్ణాటకలో ఎన్నికల బాధ్యతను బిఎస్ యెడ్యూరప్పకు అప్పగించింది. అయితే మాజీ ఉప ముఖ్యమంత్రి కెఎస్ ఈశ్వరప్ప ఈ విషయమై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. యెడ్యూరప్పకు అమిత ప్రాధాన్యాన్ని ఇవ్వడాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారు. అలాగే లింగాయత్ సామాజికవర్గ ఆధ్యాత్మిక నేత ఒకరు యద్యూరప్ప నాయకత్వాన్ని హర్షించడం లేదు. మూడో దశ ఎన్నికలు జరగనున్న నియోజకవర్గాలలో లింగాయత్‌లు ప్రభావ ప్రాబల్యాలు గణనీయమైన స్థాయిలో ఉన్నాయి. జనతాదళ్ (ఎస్) నాయకుడు, హస్సన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దురాగతాల ఉదంతం ఎన్డీఏ విజయావకాశాలను తీవ్రంగా దెబ్బ తీసింది ప్రజ్వల్‌కు మద్దతుగా ప్రధాని మోదీ కూడా ప్రచారం చేశారు. పోలింగ్ అయిన తరువాత ప్రజ్వల్ జర్మనీకి పరారయ్యాడు. ఇందుకు మోదీ సర్కార్ సహకరించిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఓబీసీ రిజర్వేషన్లలో ముస్లింలకు 4 శాతం సబ్ కోటాను ఇవ్వడాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముస్లింలకు బదిలీ చేసేందుకు కాంగ్రెస్ పన్నాగమని మోదీ తీవ్ర స్థాయిలో చేసిన ఆరోపణలకు కూడా ప్రజల నుంచి పెద్దగా ప్రతిస్పందన లేదు (నిజానికి ఈ సబ్ కోటాను 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి బీజేపీ ప్రభుత్వం రద్దు చేసేంతవరకు బీజేపీతో సహా అన్ని పార్టీల ప్రభుత్వాలూ అమలుపరిచాయి). ఏడాది క్రితం అసెంబ్లీ ఎన్నికలలో సాధించుకున్న ఓట్ల శాతాన్ని ఈ ఎన్నికలలోనూ నిలబెట్టుకోగలిగితే బీజేపీ అధీనంలో ఉన్న 14 సీట్లలో ఏడింటిని తప్పకుండా కైవసం చేసుకోగలుగుతుంది. ప్రజ్వల్ ఉదంతంతో అప్రతిష్ఠపాలైన జనతాదళ్(ఎస్) పార్టీకి చెందిన ఓటర్లను తన వైపుకు తిప్పుకోగలిగితే కాంగ్రెస్‌కు లభించే స్థానాల సంఖ్య 11కి పెరిగే అవకాశమున్నది. మహారాష్ట్రలో మూడో విడత పోలింగ్ 11 నియోజకవర్గాలలో జరగనున్నది. 2019లో ఈ 11 స్థానాలలో ఏడింటిని నాటి బీజేపీ%–%శివసేన కూటమి కైవసం చేసుకున్నది. ప్రస్తుత ఎన్నికలలో అందరి దృష్టి పశ్చిమ మహారాష్ట్రపై ఉన్నది. మనుగడ ముప్పు నెదుర్కొంటున్న ఎన్సీపీని రక్షించుకునేందుకు ఆ పార్టీ అధినేత శరద్ పవార్ తన సర్వశక్తులనూ ఒడ్డుతున్నారు. కాగా ఈ దశలో ఇండియా కూటమి స్వల్పస్థాయిలో లబ్ధి పొందే అవకాశమున్నది. ఇక మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి విజయావకాశాలు ముఖ్యంగా చంబల్%–%గ్వాలియర్ ప్రాంతంలో మెరుగ్గా ఉన్నాయి. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ హవా ప్రచండంగా వీచినప్పటికీ ఈ ప్రాంతాలలో కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోలేదు. నేడు పోలింగ్ జరగనున్న 9 స్థానాలనూ 2019లో బీజేపీనే గెలుచుకున్నది. కాంగ్రెస్ మూడు సీట్లలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ దృష్ట్యా కాంగ్రెస్ ఆ స్థానాలను గెలుచుకునే అవకాశమున్నది. ఉత్తరప్రదేశ్‌లో నేడు పోలింగ్ జరగనున్న పది స్థానాలూ సమాజ్‌వాది పార్టీ ప్రభావ ప్రాబల్యాలు బలంగా ఉన్న ప్రాంతాలలో ఉన్నాయి. అయితే బీఎస్పీ తరపున ఐదుగురు ముస్లిం అభ్యర్థులు రంగంలో ఉన్నందున ఇండియా కూటమి గట్టి సవాల్ నెదుర్కొంటుందని చెప్పవచ్చు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో గత రెండు సార్వత్రక ఎన్నికలలోనూ అన్ని స్థానాలనూ బీజేపీనే గెలుచుకున్నది. అయితే ఈసారి ఆ పరిస్థితి ఉండకపోవచ్చు. ఆదివాసీలు అత్యధికంగా ఉన్న ప్రాంతాలలో బీజేపీకి కాంగ్రెస్ గట్టి పోటీనిస్తోంది. క్షత్రియులు, పటేళ్లు మొదలైన సామాజికవర్గాలు బీజేపీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉండడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే విషయం. పశ్చిమ బెంగాల్‌లో నేడు పోలింగ్ జరగనున్న నాలుగు నియోజకవర్గాలలోనూ త్రిముఖ పోటీ జరగనున్నది. ముస్లింలు అత్యధికంగా ఉన్న ఈ నాలుగు నియోజకవర్గాలలోనూ కాంగ్రెస్%–%లెఫ్ట్ కూటమి ముస్లిం అభ్యర్థులను నిలబెట్టినందున బీజేపీ పరిస్థితి మెరుగుపడే అవకాశమున్నది. అస్సోంలో నియోజకవర్గాల పునర్విభజన ఆయా పార్టీల జయాపజయాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయనున్నది. బిహార్, ఛత్తీస్‌గఢ్, గోవాలలో కూడా ఇండియా కూటమికి విజయావకాశాలు మెరుగ్గా ఉన్నాయి. మొత్తం మీద ఈ మూడో దశలో ఎన్డీఏ కూటమి మరో 20 సీట్లను కోల్పోయిన పక్షంలో, ఈ సార్వత్రక ఎన్నికల ఆరంభంలో ఎవరూ ఊహించని పరిస్థితి నెలకొనే అవకాశమున్నది: బీజేపీ నేతృత్వంలోని అధికార కూటమికి కనీస మెజారిటీ (272) సైతం దక్కే అవకాశముండదు.

## "ఈ ఎన్నికలు రామభక్తులు మరియు రామద్రోహిల మధ్య ఎంపిక": యోగి ఆదిత్యనాథ్



బెగుసరాయ్: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ "గోహత్య"ను ప్రోత్సహించడం మరియు ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా "మత ప్రాతిపదికన దేశ విభజన" కోసం నిలబడిన కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాన్ని "రామ ద్రోహి" అని అభివర్ణించారు. బీహార్‌లోని బెగుసరాయ్ లోక్‌సభ స్థానంలో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ నిలబెట్టుకోవాలని భావిస్తున్న ర్యాలీలో సీనియర్ బీజేపీ నాయకుడు ఈ వ్యాఖ్యలు చేశారు. "కొనసాగుతున్న ఎన్నికలు రామభక్తులు మరియు రామద్రోహిల మధ్య ఎంపిక" అని గోరక్ష్‌ధామ్ పుణ్యక్షేత్రం పోంటిఫ్ అన్నారు, అతను "జో రామ్ కో లాయే హై, హమ్ ఉంకో లాయే హై" అని జనాన్ని నినాదాలు చేశాడు. "నేను రాముడి దేశం నుండి వచ్చాను. సీతాదేవి జన్మస్థలమైన బీహార్ ప్రజల హృదయాలలో అయోధ్య కోసం ఆలయానికి ప్రత్యేక స్థానం ఉందని నాకు తెలుసు" అని యోగి అన్నారు. యుపిలో కాంగ్రెస్ మిత్రపక్షం మరియు బిజెపికి ప్రధాన ప్రత్యర్థి అయిన సమాజ్‌వాదీ పార్టీ పేరు చెప్పకుండా, "రామ ద్రోహిలలో రామభక్తులపై తూటాలు పేల్చిన వారు ఉన్నారు, మాఫియా డాన్‌ల మరణానికి సంతాపం తెలిపారు" అని అన్నారు. 1980వ దశకంలో ఎస్పీ వ్యవస్థాపకుడు దివంగత ములాయం సింగ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 'కరసేవకుల'పై పోలీసులు కాల్పులు జరపడంతో పాటు, పోలీసు సిబ్బంది సమక్షంలోనే అతిక్ అహ్మద్‌ను చంపి, జైలులో ఉండగానే ముఖ్తార్ అన్సారీ మరణించడం ప్రస్తావన. ఎన్‌డిఎ అధికారం చేపట్టకముందే బీహార్‌లో ఆర్‌జెడి–కాంగ్రెస్ అధర్మానికి కారణమని నిందించిన యోగి, "బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదేశానికి ద్రోహం చేస్తూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా దేశాన్ని మత ప్రాతిపదికన విభజించడానికి వారు ఒక ప్రణాళికను రూపొందించారు" అని ఆరోపించారు. దళితులు, ఓబీసీలకు కేటాయించిన కోటాలను వేరే చోటకు మళ్లిస్తే ఎక్కడికి పోతారని యోగి ప్రశ్నించారు. అధికారంలో ఉండగానే కాంగ్రెస్ సచార్ కమిటీని వేసి కుట్రకు శ్రీకారం చుట్టింది.

కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో "మైనారిటీలకు వారి ఇష్టానుసారం ఆహారం తీసుకునే హక్కు" అని హామీ ఇచ్చిందని మరియు "హిందువుల ఆహారపు అలవాట్లు ఇతర వర్గాల మాదిరిగానే ఉన్నాయి" అని ఆయన ఆరోపించారు. "కానీ ఒక తేడా ఉంది. హిందువులు గోహత్యను మరియు దాని మాంసాన్ని తినడాన్ని అనుమతించలేరు. వీటిని ప్రోత్సహించాలనుకునే వారిని మనం వ్యతిరేకించాలి" అని యుపి ముఖ్యమంత్రి అన్నారు. ఎన్‌డిఎకు ఓటు వేయాలని, ప్రధాని నరేంద్ర మోడీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు, అతని ''బలమైన'' పాలనలో, ''సరిహద్దు ఉగ్రవాదం తుడిచిపెట్టుకుపోయింది మరియు భారత గడ్డపై ప్రతి పేలుడు నుండి కూడా భయంకరమైన పాకిస్తాన్ తనను తాను దూరం చేసుకుంటుంది." అది క్రాకర్స్ పేలితే". "భారతదేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశించింది. బీహార్ లాంతరు యుగానికి తిరోగమనం చేయడానికి %=జీణ% మరియు కాంగ్రెస్‌లను అనుమతించకూడదు" అని యోగి %=జీణ% ఎన్నికల గుర్తును ప్రస్తావిస్తూ అన్నారు. "నా రాష్ట్రంలో, మేము %చీణూ% మొత్తం 80 స్థానాలను గెలుచుకునేలా చూస్తాము. బీహార్ కూడా ఇదే విధమైన క్లీన్ స్వీప్‌ను చూస్తుందని నేను ఆశిస్తున్నాను", యుపి బలమైన వ్యక్తిని జోడించారు, రాజకీయ పదజాలంలో 'బుల్‌డోజర్ బాబా' అని మారుపేరు పెట్టారు, అతను కూడా నివాళులర్పించాడు. బెగుసరాయ్‌కు చెందిన ప్రముఖ హిందీ కవి రాంధారి సింగ్ దినకర్.

## టోల్‌ప్లాజాల వద్ద భారీ రద్దీ



ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓటర్లు స్వస్థలాలకు తరలి వెళ్తుండటంతో చౌటుప్పల్‌లోని పంతంగి టోల్‌ప్లాజా వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడింది. దీంతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. పలుచోట్ల ఫాస్ట్ ట్యాగ్ స్కానింగ్ ఆలస్యం అవుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వాహనాలు కిలో మీటర్ల మేర బారులు తీరాయి. మరోవైపు హైదరాబాద్– టు విజయవాడ హైవేపై వాహనాల రద్దీ భారీగా నెలకొంది. శివారు ప్రాంతాల్లో నివాసం ఉండే ఓటర్లు తమ సొంత వాహనాల్లో ఔటర్ మీదుగా అబ్దుల్లాపూర్ మెట్ నుంచి విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఇలా ఔటర్‌పైకి భారీగా వాహనాలు చేరుకోవడంతో 5 కిలో మీటర్ల మేర భారీగా ట్రాఫిక్ జాం అయ్యిందని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధి రీత్యా హైదరాబాద్‌లో స్థిరపడిన వారంతా, ఓటేసేందుకు ఏపికి వెళుతుండటంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. ముఖ్యంగా సొంత వాహనాల్లో వెళ్లే వారితో హైదరాబాద్ టు –విజయవాడ హైవేపై పలుచోట్ల ట్రాఫిక్ జాం అవుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి వద్ద కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ ఏర్పడింది. కొర్రపాడు టోల్ గేట్ దగ్గర నాలుగు టోల్ బూతులను తెరిచి విజయవాడ వైపు వాహనాలను పంపించారు. వరుస సెలవులు రావడంతో కార్లు, బస్సుల్లో ప్రయాణికులు తరలివెళ్తున్నారు. మండే ఎండలో కూడా వాహనాల రద్దీ అధికంగా ఉందని అధికారులు తెలిపారు.

## హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ...!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హోమ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా హోం ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతున్నప్పటికీ.. పోస్టల్ బ్యాలెట్ మాత్రం కొంత మందకోడిగా సాగుతుంది. ఇక పోలింగ్ నిర్వహణ కోసం దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్తోంది ఎలక్షన్ కమిషన్. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామంటోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామంటుంది. ఎన్నికల నిర్వహణలో మూడు లక్షల మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొంది. ఎన్నికల విధుల్లో ఉన్నవారు దాదాపు 2,40,000 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం అప్లై చేసుకున్నారు. అయితే రాష్ట్రవ్యాప్తంగా హోమ్ ఓటింగ్ వేయడానికి 24,000 మందికి పైగా అప్లై చేసుకుంటే 23 వేల మందికి మాత్రమే అవకాశం కల్పించింది ఎలక్షన్ కమిషన్. మరో వెయ్యి మందికి వివిధ కారణాలవల్ల రిజెక్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ ప్రక్రియ ఎలా సాగుతుందో ఫీల్డ్ విజిట్ చేస్తున్నారు సిఈఓ వికాస్ రాజ్. ఇందులో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని పరిశీలించడానికి హైదరాబాద్ అబిడ్స్?లో ఉన్న ఓ పాఠశాలలో ఫెసిలిటేషన్ సెంటర్స్?ను సందర్శించి స్ట్రాంగ్ రూమ్, డేటా ఎంట్రీ, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చేశారని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగుల కోసం వారు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మే 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వారిగా ఈవీఎం రాండమైజేషన్ జరిగిందని, బ్యాలెట్ కమిషనింగ్ ప్రక్రియ మొదలు అయిందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు త్రాగునీరు, షెడ్స్, మెడికల్ బృందాలు, షామియాన, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశించామన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఓటర్లు ఎవ్వరికీ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివారం వరకు హోమ్ ఓటింగ్ 50 శాతం కంటే ఎక్కువగా పూర్తయిందని తెలిపారు.

## సూపర్ సిక్స్ ప్రధాన అస్త్రాలు





నిజామాబాద్: గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు సాధ్యమేనా అని ప్రశ్నించిన విమర్శకుల నోళ్లు మూయిస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు దూసుకుపోతోంది. ఇప్పటికే ఆరు హామీలలో 5 హామీలు అమలు చేసి ఆరవ కీలక హామీ అయిన రైతు రుణమాఫీపై తేదీని సైతం నిర్ణయించి ప్రకటించారు. దశాబ్దాల తన రాజకీయ ప్రయాణంలో ఎప్పుడూ విపక్ష పార్టీ ప్రతినిధిగా ఉన్న రేవంత్.. నేరుగా సీఎం కావటంతో ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారో అనే అనుమానాలకు చెక్ పెడుతూ.. ఇచ్చిన 6 హామీల్లో ఐదింటిని నాలుగు నెలల్లోనే అమలు చేసి చూపించారు. సీఎం ధీమా చూసిన కాంగ్రెస్ నేతలు కూడా మిగిలిన ప్రతి హామీనీ ఎన్నికల కోడ్ తర్వాత అమలు చేసి తీరతామని ప్రజలకు చెబుతూ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో క్షేత్రస్థాయిలో తమ బలాన్ని పెంచే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ ఎంపీ ఎన్నికల్లో మహాలక్ష్మి ,గృహజ్యోతి వంటి పథకాల అమలు తమకు కలిసొస్తుందని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అంశాలు కుల, మతాలకు అతీతంగా మహిళల మనసు గెలిచాయనీ, దీంతో ఈసారి వారి ఓట్లు తమకేననే అంతర్గత సర్వేలూ చెబుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు, గొర్రెల పంపిణీ స్కాం, హెచ్ఎండీఏ అధికారుల అవినీతి, ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ స్కామ్‌లో కవిత అరెస్టు వంటి వాటి మూలంగా, బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు గండిపడటం ఖాయమని, అందులో చెప్పుకోదగ్గ మొత్తం తనవైపు మళ్లుతుందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. తాము వచ్చిన 3 నెలల్లో ఉద్యోగాల నోటిఫికేషన్లు, నియమాకాలు పూర్తైన ఉద్యోగాలకు సంబంధించిన నియమాక పత్రాలు అందించటంతో ఈసారి నిరుద్యోగుల ఓటూ తమకే మళ్లుతుందని, ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ స్పెషల్ డ్రైవ్ వంటి కార్యక్రమాలు కూడా తమకు ప్లస్ అవుతాయని కాంగ్రెస్ భావిస్తోంది.నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వారికి గృహజ్యోతి స్కీమ్ కింద మాఫీ కోసం రూ. 2,418 కోట్లు కేటాయించింది కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ కోసం రూ. 22,500 కోట్లు కేటాయించి, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో 3,500 చొప్పున మొత్తం నాలుగున్నర లక్షల ఇండ్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధంచేసింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి నెలకు సుమారు రూ. 250 కోట్ల ఖర్చు అవుతుండగా, ఏడాదికి దాదాపు రూ. 1,500 కోట్లు అవుతోందని ఆర్టీసీ అంచనావేసింది. ఇందులో ఫిబ్రవరిలో రూ. 374 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి అందజేసింది. మహాలక్ష్మి స్కీమ్‌లోని రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్ కోసం మార్చి నెల అడ్వాన్సుగా రూ. 80 కోట్లను ఫిబ్రవరిలోనే ప్రభుత్వం విడుదల చేసింది. దీనికోసం ఏడాదికి దాదాపు 40 లక్షల మందికి రూ. 3,200 కోట్లు ఖర్చవుతుందని అంచనా. రైతు భరోసాకు ఒక సీజన్‌కు రూ. 9,650 కోట్ల చొప్పున రెండు సీజన్‌లకు కలిపి దాదాపు రూ. 19 వేల కోట్లు అవుతుందని అంచనా. వరి పంటకు క్వింటాల్‌కు రూ. 500 చొప్పున బోనస్‌గా ఒక్కో సీజన్‌కు సగటున కోటి టన్నులకు రూ. 5 వేల కోట్లు అవసరమని అంచనా వేశారు. 'ఆసరా' పేరుతో ఉన్న పింఛన్లను 'చేయూత' పేరుతో రూ. 4,000కు పెంచినందున ఏటా దాదాపు 18 వేల కోట్లు అవసరమని సర్కారు అంచనా వేసింది.

# రఫాపై ఇజ్రాయిల్ దాడిని తీవ్రంగా ఖండించిన ఆఫ్రికన్ యూనియన్




**నైరోబి :** గాజా దక్షిణ నగరమైన రఫాపై ఇజ్రాయిల్ దాడిని ఆఫ్రికన్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘోరమైన చర్యలను అంతర్జాతీయ సమాజం అడ్డుకోవాలని బుధవారం పిలుపునిచ్చింది. పాలస్తీనా భూభాగానికి మానవతా సాయాన్ని అందించే కీలకమైన రెండు కారిడార్‌ల్లోకి ఇజ్రాయిల్ యుద్ధ ట్యాంకులను పంపి మూసివేసిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధం రఫా క్రాసింగ్‌కు చేరుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎయు కమిషన్ చీఫ్ మౌసా ఫకి మహ్మత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గాజాపై ఇజ్రాయిల్ చేపట్టిన యుద్ధంతో ప్రతి క్షణం భారీ మరణాలు నమోదవుతున్నాయని ఫకీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మానవ జీవన పరిస్థితులపై క్రమబద్ధమైన విధ్వంసంగా ఆప్రకటనలో తెలిపారు. భయంకరమైన దాడులను అడ్డుకునేందుకు సమిష్టి చర్యను సమర్థవంతంగా సమన్వయం చేయాలని మొత్తం అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చారు.

## భారత్ అంతరంగిక వ్యవహారాల్లో అమెరికా జోక్యం




**మాస్కో :** భారత్ అంతరంగిక వ్యవహారల్లో, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా విమర్శించింది. రష్యా, సౌదీ అరేబియా విధానాలను అనుసరించేందుకు భారత్ ప్రయత్నిస్తోందంటూ వాషింగ్టన్ పోస్ట్ ఇచ్చిన వార్తా కథనంపై స్పందిస్తూ రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జకరోవా పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్ర గురించి అమెరికాకు అవగాహన లేదు. అందువల్లే భారత్‌లో మత స్వేచ్ఛ గురించి నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని ఆమె విమర్శించారు. న్యూఢిల్లీపై అమెరికా ప్రతీసారీ ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వుంటుంది. భారతదేశం యొక్క చారిత్రక నేపథ్యాన్ని, వారి జాతీయ మనస్తత్వాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను సంక్లిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆమె విమర్శించారు. వలసవాద కాలం నాటి మనస్తత్వ ధోరణి కారణంగానే ఇలా వ్యవహరిస్తోందన్నారు. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను గతేడాది అమెరికా గడ్డపై హతమార్చేందుకు జరిగిన విఫల కుట్రకు సంబంధించి రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) అధికారి పేరును వాషింగ్టన్ పోస్ట్ ప్రస్తావించింది. దీన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందంటూ వాషింగ్టన్ పోస్ట్ కథనంలో అవాంఛనీయమైన, నిర్ధారించబడని ఆరోపణలు వున్నాయని భారత్ విదేశాంగ శాఖ పేర్కొంది.

## పాక్‌తో భారత్ చర్చలు జరపాలి...!




దేశవ్యాప్తంగా ఎన్నికల హడావుడి ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ పాకిస్తాన్‌తో చర్చలు జరపాలని లేకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. పాకిస్తాన్ వద్ద అణుబాంబులు ఉన్నాయి. భారత ప్రభుత్వం ఆ దేశంతో మాట్లాడటానికి బదులుగా మా సైనిక శక్తిని పెంచుతున్నామని అంటుంది. దీని వలన ఉద్రిక్తతలు పెరిగిపోతాయి. పిచ్చోడి చేతిలో బాంబు ఉంటే ఎలా ఉంటుందో, పాక్ దగ్గర ఉన్న అణుబాంబులను భారత్‌పై ప్రయోగించాలని నిర్ణయించుకుంటే భారీ నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. అణుబాంబులు భారత్ వద్ద కూడా ఉన్నాయి. కానీ పిచ్చోడి చేతిలో ఉంటే మరింత ప్రమాదకరం, ఒక 'పిచ్చివాడు' లాహోర్‌పై బాంబు వేయాలని నిర్ణయించుకుంటే, రేడియేషన్ అమృత్‌సర్‌కు చేరుకోవడానికి 8 సెకన్లు పట్టదు, దీని ప్రభావం కొద్ది సెకన్లలోనే ఎంతగానో చూపిస్తుంది. కాబట్టి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచకుండా చూడాలని మణిశంకర్ అయ్యర్ అన్నారు. అయితే ఈ వ్యాఖ్యాల తాలుకూ వీడియోపై కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఎక్స్‌లో స్పందిస్తూ, రాహుల్ కాంగ్రెస్ సిద్ధాంతం ఈ ఎన్నికల్లో పూర్తిగా కనిపిస్తోందని అన్నారు. సియాచిన్‌ను వదులుకోవడానికి పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వండి. ప్రజలను విభజించడం, అబద్ధాలు, దుర్వినియోగం, పేదలను తప్పుదారి పట్టించడానికి నకిలీ హామీలు ఇస్తారని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. బీజేపీ నాయకుడు, భోజ్‌పురి నటుడు రవి కిషన్ కూడా అయ్యర్‌పై విరుచుకుపడ్డారు, పాకిస్తాన్ ప్రస్తుతం ఆహారం కోసం కష్టపడుతోంది కాబట్టి కాంగ్రెస్ నాయకుడు ఎక్కడైనా చికిత్స పొందాలని అన్నారు. ఇది కాంగ్రెస్ భారతదేశం కాదు. ఇప్పుడు, భారతదేశం చాలా శక్తివంతమైనది. ఇది ప్రధాని భారతదేశం అని కిషన్ అన్నారు.

## దిగొచ్చిన ఎయిర్ ఇండియా నిరసనలు కొనసాగడంతో యాజమాన్యం చర్చలు




**న్యూఢిల్లీ :** దేశంలోనే ప్రధాన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ యాజమాన్యం ఎట్టకేలకు దిగొచ్చింది. వేతనాలు, పని వేళలు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు అనూహ్యంగా సామూహిక సెలవు పెట్టి సమ్మె చేపట్టడంతో ఎయిర్ ఇండియా యాజమాన్యం తీవ్రమైన అణిచివేత చర్యలకు పాల్పడింది. దాదాపు 170 సర్వీసులను రద్దు చేయడంతో అటు ప్రయాణికులను ఇబ్బందుల పాల్జేసింది. ఇటు సామూహిక సెలవులో ఉన్న 30 మంది వరకు సీనియర్ ఉద్యోగులను తొలగిస్తూ సర్క్యులర్లు పంపింది. సెలవుపై ఉన్న మిగిలిన వారందరూ ఈ నెల 9న సాయంత్రం 4 గంటల లోగా విధులకు హాజరవ్వాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సివుంటుందని హెచ్చరించింది. అయితే ఈ బెదిరింపులను ఉద్యోగులు పట్టించుకోకుండా తమ ఆందోళనను మరింత ఉధృతంగా కొనసాగించారు. ఆందోళనలో పాల్గొనేవారి సంఖ్య కూడా పెరుతూవచ్చింది. దీంతో గురువారం కూడా మరో 85 సర్వీసులను ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ రద్దు చేయాల్సివచ్చింది. ఉద్యోగుల సమ్మెకు ప్రయాణీకుల నుంచి కూడా మద్దతు లభించింది. దీంతో యాజమాన్యంపై ఒత్తిడి పెరగడం, అటు లేబర్ కమిషనర్ కూడా రంగంలోకి దిగడంతో చర్చలకు అంగీకరించింది. న్యూఢిల్లీలోని ఛీఫ్ లేబర్ కమిషనర్ (సెంట్రల్) కార్యాలయంలో గురువారం యాజమాన్యానికి, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సంఘం ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. అనంతరం ఇరుపక్షాలు ఒక పత్రంపై సంతకాలు చేశాయి. మీడియా కథనాల ప్రకారం.. తొలగింపు సర్క్యులర్లను వెనక్కి తీసుకుంటామని, వేతనాలు, పనివేళలకు సంబంధించిన ఇతర సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. ఉద్యోగులు కూడా సెలవును వెనక్కి తీసుకొని విధులకు హాజరు అవుతామని పేర్కొన్నట్లు తెలిసింది. దీంతో బుధ, గురువారాల్లో విమాన సర్వీసుల రద్దు కారణంగా చిక్కుకుపోయిన ప్రయాణీకులకు కూడా ఉపశమనం లభించినట్లు అయ్యింది.

## సెప్టెంబరులో శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు



**కొలంబో :** శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు సెప్టెంబరు 17, అక్టోబరు 16 మధ్య నిర్వహించనున్నట్లు ఆ దేశ ఎన్నికల సంఘం గురువారం ప్రకటించింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితిలో అధ్యక్ష ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు ఆహ్వానిస్తామని ఎన్నికల కమిషన్ చైర్మన్ రత్ననాయకె తెలిపారు. కొత్త చిహ్నంతో అధ్యక్షులు రణీల్ విక్రమసింఘె అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తారని భావిస్తున్నట్లు గత నెల్లో ఆయన సన్నిహితులు తెలిపారు.

## బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

**శివకాశి :** తమిళనాడులోని శివకాశిలో ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. గురువారం మధ్యాహ్నం సుదర్శన్ ఫైర్‌వర్క్స్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగింది. పేలుడు వార్త తెలియగానే శివకాశీ, విరుధునగర్ నుంచి వచ్చిన మూడు అగ్ని మాపక యంత్రాలు సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొని వచ్చాయి. ఈ పేలుడులో ఒక కార్మికుడు గల్లంతయ్యాడనే అనుమానంతో ఆయన కోసం శిథిలాల మధ్య పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నైపుణ్యం లేని కార్మికులు సున్నితమైన రసాయనాల మిశ్రమాలను కలుపుతుండగా ఈ పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో సుమారు 100 కార్మికులు పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ



ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేగంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని, క్షతగాత్రులందరికీ మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాగానే బాధితులందరికీ ప్రభుత్వ సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఫాసిజంపై విజయానికి గుర్తుగా మాస్కోలో మిలిటరీ పరేడ్



మాస్కో : నాజీ జర్మనీపై 1945లో సోవియట్ యూనియన్ సాధించిన విజయం 79వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ రెడ్ స్క్వేర్ వద్ద గురువారం వార్షిక మిలటరీ పరేడ్ జరిగింది. పరేడ్‌కు ముందు బలగాలను, అతిథులను ఉద్దేశించి అధ్యక్షుడు పుతిన్ ప్రసంగించారు. నాజీయిజంపై పోరాడి అసువులు బాసిన సైనికులందరికీ ఘనంగా నివాళులర్పించారు.

## వెనుకబడిన వర్గాలు ఇక వెనకేనా?

భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను నిర్వచించకపోవడం వలన వెనుకబడిన వర్గాలు అనే పదానికి నిర్దిష్టమైన నిర్వచనం లభించడం లేదు. కనీసం రాజ్యాంగ రచయితలైనా లేదా సామాజికవేత్తలైనా వెనుకబాటుతనాన్ని నిర్వచించకపోవడం శోచనీయాంశం. 1956లో ప్రచురించిన వెనుకబడిన వర్గాల నివేదిక ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసి లను కలిపి వెనుకబడిన వర్గాలుగా పేర్కొన్నది. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నిర్వచించిన దాని ప్రకారం వెనుకబడిన వర్గం అంటే కులం, మతం, జాతి, భాష, వృత్తి తదితర ప్రాతిపదికలపై నిర్ధారించదగిన, గుర్తించదగిన వ్యక్తుల సమూహమై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలలో వెనుకబాటు లక్షణాలతో ఉన్నదే వెనుకబడిన వర్గం. తక్కువ అక్షరాస్యత, విద్యలేమి, పేదరికం, శ్రామిక దోపిడీ, అంటరానితనం వంటి లక్షణాలతో కూడిన సాంఘిక సమూహాలు, వర్గాలు లేదా కులాలే వెనుకబడిన వర్గాలు. సాంఘికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలైన కూలీలు, తెగలుకలిసి ఏర్పడిన సామాజిక వర్గమే వెనుకబడిన వర్గం. ఆర్టికల్ 15(4)– సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గం గురించి చెప్పింది. ఆర్టికల్ 16(4)– వెనుకబాటు వర్గం గురించి చెప్పి సేవా రంగాలలో వారికి సరైన ప్రాతినిధ్యం లేదని చెప్పింది. ఆర్టికల్ 45– ఉచిత నిర్బంధ విద్య గురించి చెప్పింది. ఆర్టికల్ 46– ఎస్‌సిలు, ఎస్‌టిలు అంతర్భాగంగా బలహీన వర్గాల అందరినీ కలుపుకొని వెనుకబడిన వర్గాలు అవుతారని చెప్పింది. ఆర్టికల్ 340– ప్రతి రాష్ట్రం ఆ రాష్ట్రంలో నివసిస్తున్న వెనుకబడిన వర్గాల స్థితిగతులను పరిశీలించి వారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చెప్పింది. పైన పేర్కొన్న అభిప్రాయాలు, ఆర్టికల్స్ పరిశీలిస్తే ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసి లు కలిపి వెనుకబడిన వర్గాలుగా చెప్పవచ్చు. కానీ ఎస్‌సి, ఎస్‌టిల విషయానికి వచ్చేసరికి రాజ్యాంగం వారికి రాజ్యాంగ రక్షణ కల్పించింది. కానీ అదే బిసిల విషయానికి వస్తే రాజ్యాంగ రక్షణ లేదు, నిర్దిష్టమైన నిర్వచనం లేదు. భారత దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలోనే కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. కాలక్రమేణా 1882– 91 ప్రాంతంలో కొల్హాపూర్ సంస్థానాధిషుడైన ఛత్రపతి సాహు మహారాజ్ సాంఘికంగా వెనుకబడిన జాతుల ప్రజలకు మొదటిసారి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాడు. 1918లో మైసూరు రాజు కృష్ణరాజ వడియార్ నల్వాడి సాంఘికంగా అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాడు. కానీ దీనికి నిరసనగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన పదవికి రాజీనామా చేశాడు. ఆ తర్వాత 1921లో ప్రథమ జస్టిస్ పార్టీ ప్రభుత్వం మొదటి కమ్యూనల్ గవర్నమెంట్ ఆర్డర్ (జిఒ నెంబర్ 613)ని ఆమోదించి తద్వారా భారత దేశ శాసన చరిత్రలో రిజర్వేషన్లను చట్టబద్ధం చేసిన మొట్టమొదటి ఎన్నికైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది. ఈ విధానం అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ప్రామాణికతను సంతరించుకుంది. ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్– 340 అనుసరించి తేదీ 30 జనవరి 1953లో కాకా కాలేల్కర్ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కమిషన్ వేసింది. ఇక్కడ వెనుకబడిన వర్గాలు అంటే ముఖ్యంగా బిసిల స్థితిగతులపై పరిశీలన. ఈ కమిషన్ 30 మార్చి 1955న వెనుకబాటుతనాన్ని నిర్ణయించేందుకు ప్రమాణాలు నిర్ణయిస్తూ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం హిందూ మతంలోని సాంప్రదాయక నిచ్చెన మెట్ల కులాల అమరికలో సాంఘికంగా అట్టడుగు స్థానం లో ఉండటం. ఒక కుల సముదాయంలో అంతర్భాగంగా లేదా ఆ కులంలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండడం. ప్రభుత్వ సేవల్లో ప్రాతినిధ్యం లేకపోవడం. ఈ కొలమాన అంశాల పరంగా కాకా కాలేల్కర్ కమిషన్ 2399 సముదాయ సమూహాలను విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడినవిగా ప్రకటించింది. వీటిలో 913 సముదాయాల జనాభా 11.5 కోట్లుగా పేర్కొంది. ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలు తరువాత తిరిగి ప్రకటించింది. అప్పటి దేశ జనాభా సుమారు 39,85,77,992. మిగిలిన 1486 సముదాయాల జనాభా పరిగణనలోకి తీసుకోబడలేదు. అంటే వారి జనాభా ఇంకెంత ఉంటుందో ఊహించుకోవచ్చు. నాటి నుండి నేటి వరకు బిసిల జనాభా 50 శాతానికి పైమాటే. కమిషన్ చేసిన కొన్ని సిఫారసులను పరిశీలించినట్లయితే 1961 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని వారి జనాభా లెక్కలు తయారు చేయాలి. కానీ ఇంతవరకు కులగణన చేయకపోవడం బిసిల దౌర్భాగ్యం. బిసిలపై పాలకులకు ఉన్న కుటిలనీతికి నిదర్శనం. సిక్కు, క్రిస్టియన్, ముస్లింలలోని కొన్ని సమూహాలను ఒబిసి వర్గాలుగా గుర్తించాలి. రాజ్యాంగపరంగా చట్టపరమైన రక్షణను కల్పించే పరిపాలన వ్యవస్థ మొత్తం కులతత్వంతో (ఆధిపత్య కులాలతో) నిండిపోయింది. కనుక ఈ పరిస్థితిని వెంటనే చక్కదిద్దకపోతే దేశంలో కులవర్గాలు చెలరేగి జాతీయ సమైక్యతకు పెను విఘాతం కలుగుతుందని చెప్పింది. ఒబిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి. వృత్తి విద్య కళాశాలలో 70% సీట్లు కేటాయించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్థానిక సర్వీసుల్లో క్లాస్–1 ఉద్యోగాల్లో 25%, రెండో తరగతి ఉద్యోగాల్లో 33.33%, మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగాల్లో 40% ఒబిసిలకు కేటాయించాలి. వీటికి ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు చేర్చబడవు. అన్ని రిజర్వేషన్లు 49% దాట వద్దని కోరింది. గమనించాల్సిన విషయం ఏమిటంటే కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్రం తోసిపుచ్చింది. ఈ నివేదికపై అప్పటి విద్యాధికా సంపన్న ఉన్నత సామాజిక వర్గాల వారు చాలా చాలా విమర్శలు చేశారు. సబ్బండ శ్రామిక వృత్తులు చేసే నిమ్నజాతి ప్రజలు మస్తు సమాజ ప్రగతి రథాన్ని నడిపిస్తున్నారు. ఈ ప్రజల బాగుకోసం రాజ్యాంగ రూపశిల్పులు సానుకూల వివక్ష (రిజర్వేషన్)ను పొందుపరిచారు. 70 సంవత్సరాల రిజర్వేషన్ చరిత్రలో అణగారినవర్గాల బతుకులు పూరి గుడిసెల్ల పూటగడవని స్థితిలోనే కొనసాగుతున్నాయి.

# బ్రౌన్ బ్రెడ్ ప్రయోజనాలు....



కొన్ని ఆహారాలను తినడం చాలా మందికి అలవాటు. కానీ వాటి వల్ల జరిగే ప్రయోజనాలు మాత్రం తెలియదు. తెలియకున్నా వారి ఆరోగ్యం మాత్రం పదిలంగా ఉంటుంది.అదే విధంగా మీకు బ్రౌన్ బ్రెడ్ తినే అలవాటు ఉందా? ఉంటే ఎప్పుడు తింటారు? ఎలా తింటారు అనే విషయాలు ఆలోచించాల్సిన అవసరం లేదు. ఓ సారి దీని వల్ల ఉపయోగాలు తెలిస్తే మీ డైట్ లో కచ్చితంగా ఈ బ్రౌన్ బ్రెడ్ ఉండేలా చేసుకుంటారు. మనలో చాలా మంది తెల్లగా ఉండే బ్రెడ్‌నే తింటారు. అయితే బ్రౌన్ బ్రెడ్‌తోనే చాలా రకాల ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు పోషకాహార నిపుణులు. ఇదెలా ఉంటే వైట్ బ్రెడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నాయట.

అయితే ఈ బ్రెడ్ తినడం వల్ల బరువు పెరగుతారట. అంతేకాదు బ్లడ్‌లో షుగర్ లెవల్స్ కూడా పెరుగుతాయట. ఈ బ్రౌన్ బ్రెడ్ తినడం వల్ల పోషకాలు అందడమే కాదు.. ఎన్నో సంవత్సరాల నుంచి బాధ పడెతున్న వ్యాధులకు కూడా చెక్ పెట్టవచ్చుట. బ్రౌన్ బ్రెడ్‌లో ఫైబర్, ప్రోటీన్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఇది తీసుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. పేగు కదలికలకు సహాయ పడుతుంది. పొట్ట సమస్యలను కూడా తగ్గిస్తుంది. అంతే కాకుండా ఇది కొద్దిగా తీసుకున్నా కడుపు నిండుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో ఈజీగా బరువు తగ్గించుకోవచ్చు.అంతే కాకుండా బీపీ, షుగర్ వంటి వాటిని నియంత్రణలో ఉంచుతుంది. షుగర్, బీపీ ఉండేవారు బ్రౌన్ బ్రెడ్ తీసుకోవడం ఉత్తమం. బ్రైన్ బ్రెడ్ ను గోధుమ పిండితో తయారు చేస్తారు కాబట్టి.. పుష్కలంగా పోషకాలు లభిస్తాయి. ఇది తిన్న వెంటనే శరీరంలో తక్షణమే శక్తి పెరుగుతుంది. అంతే కాకుండా ఇది కొద్దిగా తీసుకున్నా కడుపు నిండుతుంది. అలాగే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. దీంతో ఈజీగా బరువు తగ్గించుకోవచ్చు.

అంతే కాకుండా బీపీ, షుగర్ వంటి వాటిని నియంత్రణలో ఉంచుతుంది. షుగర్, బీపీ ఉండేవారు బ్రౌన్ బ్రెడ్ తీసుకోవడం ఉత్తమం. బ్రైన్ బ్రెడ్ ను గోధుమ పిండితో తయారు చేస్తారు కాబట్టి.. పుష్కలంగా పోషకాలు లభిస్తాయి.

# అధికంగా కొవ్వు ఉందా? అయితే వీటికి దూరంగా ఉండండి..




ఈ మధ్య చాలా మందిలో కొవ్వు సమస్య విపరీతంగా పెరుగుతుంది. దాన్ని నివారించడానికి చాలా కష్టాలు పడుతున్నారు. జిమ్, వాకింగ్, వ్యాయామం, డైట్ లు అంటూ అష్టకష్టాలు పడుతున్నారు.కానీ కొందరు సీరియస్ గా చేస్తే మరికొందరు గ్యాప్ లు తీసుకుంటూ చేస్తుంటారు. దీని వల్ల ఫలితం శూన్యంగా ఉంటుంది. ఇక మీరు కూడా కొవ్వుతో బాధ పడుతున్నారా? మరి మీ శరీరంలో ఉన్న కొవ్వు ఇట్టే కరగాలి అంటే ఏం చేయాలో ఓ సారి చూడండి.కొన్ని ఆహారాలను పరిగడుపున అసలు తినకూడదు. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక శరీరంలో పేరుకున్న కొవ్వు వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. ఎక్కువ ఆహారం తీసుకొని తక్కువ పని చేస్తే కచ్చితంగా కొవ్వు పెరుగుతుంటుంది. ఈ అధిక కొవ్వు కారణంగా రక్తనాళాలు బ్లాక్ అయ్యి గుండె పోటు వచ్చే సమస్య కూడా ఉంటుంది. అంతేకాదు ఈ కొవ్వు వల్ల జీర్ణక్రియకు సంబంధించిన చాలా సమస్యలు వస్తుంటాయి. మనం తినే ఆహారంలో ఎప్పుడు కూడా ఒకే రకమైన నూనెను వాడకూడదు. రెండు రకాల నూనెలను కలిపి ఉపయోగిస్తే అధిక కొవ్వుకు చెక్ పెట్టవచ్చు. ఆయిల్ ఫుడ్ ల కంటే పండ్లు, కూరగాయలు వంటివి తీసుకోవాలి. వీటి వల్ల ఆరోగ్యానికి శక్తితో పాటు కొవ్వు కూడా అదుపులో ఉంటుంది. బయట ఫుడ్ వీలైనంత తగ్గిస్తే కొవ్వుకు దూరంగా ఉండవచ్చు. రోజు మూడు పచ్చి వెల్లుల్లి రేకులు, ఉల్లిపాయలు తినడం మంచిది. ఆరోగ్యం కోసమని జీడిపప్పులు, వేరుశనగలను మాత్రం ఎక్కువగా తినవద్దు. కొవ్వు ఉండకూడదు అంటే జంక్ ఫుడ్స్ కు వీలైనంత దూరంగా ఉండాలి అని గుర్తు పెట్టుకోండి. ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను మాత్రమే తీసుకోండి. ఇతర పదార్థాల జోలికి వెళ్లకండి. ఇక మీరు కూడా కొవ్వుతో బాధ పడుతున్నారా? మరి మీ శరీరంలో ఉన్న కొవ్వు ఇట్టే కరగాలి అంటే ఏం చేయాలో ఓ సారి చూడండి.కొన్ని ఆహారాలను పరిగడుపున అసలు తినకూడదు. దీని వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఇక శరీరంలో పేరుకున్న కొవ్వు వల్ల కూడా చాలా సమస్యలు వస్తాయి. ఎక్కువ ఆహారం తీసుకొని తక్కువ పని చేస్తే కచ్చితంగా కొవ్వు పెరుగుతుంటుంది.

# పెరుగులో ఉప్పు చక్కెర ఏది కలిపి తింటున్నారు...?



పాలు, పెరుగు వంటివి తినడం చాలా మందికి ఇష్టం. ఇక అన్నం తిన్న తర్వాత ఒక ముద్ద అయినా పెరుగు తినాలి అనిపిస్తుంది. వేసవి కాలంలో దీని డిమాండ్ మరింత ఎక్కువగా ఉంటుంది. ఎందుకంటే ఇది మన కడుపును చల్లగా ఉంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. అంతే కాకుండా మన ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది పెరుగు. కొందరు పెరుగులో ఉప్పు వేసి తింటే మరికొందరు చక్కెర వేసుకుంటారు. కొందరు వట్టి పెరుగును మాత్రమే తింటారు. మరి ఉప్పు, చక్కెర ఈ రెండింటిలో ఏది మంచిది అనే వివరాలు ఓ సారి చూసేయండి. పెరుగును ఎలా తినాలి? దీని వల్ల ఫిట్ గా ఉండాలి అంటే ఏం చేయాలో కూడా తెలుసుకుందాం. పెరుగులో ఏది కలుపుకుని తినాలో తెలియక చాలామంది అనుమానంతో ఉంటారు. ఆయుర్వేదం ప్రకారం, మీరు పెరుగులో చక్కెర లేదా ఉప్పు వేయకుండా, సాదాగా తినడానికి ప్రయత్నించండి. ఉప్పు, లేదా చక్కెర ఏది లేకుండా తినకపోతే కాస్త చక్కెరతో తినండి.మధ్యాహ్నం, రాత్రి సమయంలో కాస్త ఉప్పు కలుపుకొని తినండి. మొత్తం మీద రాత్రిపూట పెరుగు తినకుండా ఉండటానికి ట్రై చేయండి. కొందరికి ప్రతిరోజూ పెరుగు తినడం వల్ల సమస్యలు కూడా రావచ్చు. అలాగే పెరుగులో తేనె, నెయ్యి, పంచదార, ఉసిరికాయ కలిపి తింటే ఆరోగ్యం బాగుంటుంది అంటున్నారు నిపుణులు. డయాబెటిక్ ఉన్నవారు చక్కెరకు బదులుగా ఉప్పు కలపుకొని తినాలి. ఉప్పు కలిపి పెరుగును తినడం వల్ల జీర్ణం అవుతుందట. కానీ అధిక రక్తపోటు ఉన్నవారు మాత్రం ఉప్పుతో తినకూడదు అంటున్నారు నిపుణులు. తింటే కచ్చితంగా బీపీ వస్తుందట. స్ట్రోక్, హైపర్ టెన్షన్ వచ్చే అవకాశం కూడా ఉంది. పెరుగు లస్సీ కూడా వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పెరుగులో చక్కెరను కలిపి తింటే చల్లదనం అంటారు నిపుణులు. దీని వల్ల మీరు వేడి నుండి ఉపశమనం పొందుతారు. దీంతో పాటు శరీరంలో శక్తి వచ్చి తాజాదనాన్ని కలిగిస్తుంది. హైడ్రేషన్ కూడా బాగానే ఉంటుంది . నీటి కొరత ఉండదు. కాబట్టి పెరుగును తినండి. కానీ కాస్త జాగ్రత్తగా తెలుసుకొని తినండి.

# మూర్ఛవచ్చిన వ్యక్తికి నీళ్లు తాగిస్తున్నారా..!




ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి.. అయితే కొన్ని ప్రాంతాలలో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇంతటి వేడి వాతావరణంలో అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా తీవ్రంగా వీచే వేడి గాలుల వల్ల అధిక ఎండల వల్ల మనిషి డీ హైడ్రేట్ అవుతారు..

దీంతో మనిషి మూర్ఛపోయే ప్రమాదం కూడా ఉంది.. గుండె సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయి.. అంతేకాదు ఎండల తీవ్రత కారణంగా ప్రజలు స్పృహ తప్పి పడిపోతూ ఉంటారు ..అయితే ఇలా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి వారికి నీరు తాగించే ప్రయత్నం చేస్తూ ఉంటారు.. ముఖ్యంగా అపస్మారక స్థితిలో ఉన్న వారిని స్పృహలోకి తీసుకురావడానికి చేయాల్సిన ప్రథమ చికిత్స చాలా మందికి తెలియదు.. అందులో భాగంగానే ఇలా నీళ్లు తాగించే ప్రయత్నం చేస్తారు.. అయితే స్పృహ తప్పిన వారికి నీళ్లు తాగిస్తే ఏం జరుగుతుంది అనే విషయాన్ని వైద్యనిపుణులు స్పష్టంగా తెలియజేశారు .. ఈ క్రమంలోనే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొన్ని విలువైన మార్గదర్శకాలను విడుదల చేస్తూ ప్రథమ చికిత్స ఎలా చేయాలో వెల్లడించింది.

ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ తప్పితే వారికి నీళ్లు ఇవ్వకూడదు.. అపస్మారక స్థితిలో ఉన్న వారికి నీళ్లు తాగించినప్పుడు వారు నీరు సరిగ్గా తాగలేరు.. నీళ్లు కడుపులోకి ప్రవేశించవు.. అలాంటి సమయంలో గుండెల్లో మంటలు రావచ్చు ..శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవవచ్చు. వారి ఆరోగ్యం మరింత దిగజారే అవకాశాలు ఉన్నాయి.. అందుకే స్పృహ లేని వ్యక్తులకు నీళ్లు తాగించే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా చేయకండి.. అపస్మారక స్థితికి చేరుకున్నప్పుడు ముందుగా వారి తలను చేతులతో పైకి లేపాలి. ఆ తర్వాత ముఖం మీద కొన్ని నీళ్లు చల్లాలి.. ఆ తర్వాత శ్వాస తీసుకుంటున్నారా? లేదా ? పల్స్ ఉందా? లేదా ? అని చూడడం తప్పనిసరి .. ఈ రెండు ఉన్నట్టయితే ఇక ఆ వ్యక్తి ఆరోగ్యానికి డోకా ఉండదు. స్పృహ లేని వ్యక్తికి శ్వాస సరిగ్గా రాకపోతే వెంటనే సి పి ఆర్ చేయాలి.. ఇక దీనిని ఎలా చేయాలంటే రోగి యొక్క చాతి మధ్యలో ఎవరైనా సరే తమ రెండు అరచేతులను ఒకదానిపై ఒకటి పెట్టాలి.. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని ఒక నిమిషంలో 100 నుండి 120 సార్లు పుష్ చేయాలి. అలా రెండు మూడు సార్లు చేయడాన్ని ఇక్కడ సిపిఆర్ అంటారు . ఇలా చేయడం వల్ల శరీర భాగాల్లో ఆక్సిజన్ తో కూడిన రక్తం సరఫరా అయి. మనిషి స్పృహలోకి వస్తారు.. వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

# రాత్రి స్నానం చేయడం మంచిదా...?



రాత్రి స్నానం చేయడం వల్ల చాలా లాభాలు ఉన్నాయని తెలియగానే చాలా మంది రాత్రి సమయంలో స్నానం చేస్తున్నారు. ఇక ఉదయం నుంచి చెమటతో బాధ పడి రాత్రి స్నానం చేసి హ్యాపీ గా పడుకోవడం చాలా మందికి ఇష్టం.అందుకే చాలా మంది ప్రతి సీజన్‌లో రాత్రి స్నానం చేసిన తర్వాతే నిద్రపోతారు. మరి ఇలా రాత్రి స్నానం చేయడం నిజంగా మేలు చేస్తుందా లేదా అనే విషయాలు తెలుసుకుందాం. వేసవిలో రాత్రిపూట స్నానం చేయడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది అంటున్నారు నిపుణులు. రోజంతా పరిగెత్తడం వల్ల, చెమట, ధూళి . విషపూరిత బ్యాక్టీరియా కూడా ప్రజల శరీరాలపై పేరుకుపోవచ్చు. ఇది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో, రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ శరీరం శుభ్రం అవుతుంది. మీకు మంచి నిద్ర వస్తుంది. మీరు రాత్రిపూట చల్లని లేదా గోరువెచ్చని నీటితో స్నానం చేయవచ్చు. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ ఒత్తిడి తగ్గుతుంది . మీ మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఇది మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఏ సీజన్ లోనైనా మంచినీటితో స్నానం చేయవచ్చుట. కానీ చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యలు రావచ్చు అంటున్నారు. అధికంగా రోగనిరోధక శక్తి ఉంటే వారు మాత్రం చల్లని నీటితో స్నానం చేయవచ్చు.రాత్రి భోజనం చేసిన వెంటనే స్నానం చేయకూడదట. అలా చేయడం వల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయట. వాస్తవానికి, రాత్రి భోజనం తర్వాత మన శరీర జీర్ణక్రియకు చురుకుగా అవుతుందట. ఈ సమయంలో స్నానం చేయడం వల్ల ఈ జీర్ణక్రియ ప్రక్రియ ప్రభావితం అవుతుందట. ప్రజలు రాత్రి భోజనానికి , నిద్రించడానికి కనీసం 1-2 గంటల ముందు స్నానం చేయడం ఉత్తమం అంటున్నారు. మీకు ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నా.. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ సమస్యలు పెరుగుతుంటే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. శరీరాన్ని వెచ్చగా ఉంటే బట్టలు ధరించడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. మీరు పిల్లలను బయటకు తీసుకువెళితే, వారి చెవులను కప్పేలా జాగ్రత్త పడండి. పిల్లలకు గోరు వెచ్చని నీటిని ఇవ్వండి. కొన్ని రోజులుగా వేడి తన ప్రతాపం చూపిస్తుంది. ఈ క్రమంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. కొన్నిసార్లు వర్షం, కొన్నిసార్లు సూర్యరశ్మి, కొన్నిసార్లు తీవ్రమైన చలి, అన్నట్టుగా ఉంటుంది. అందుకే జాగ్రత్త. అధికంగా రోగనిరోధక శక్తి ఉంటే వారు మాత్రం చల్లని నీటితో స్నానం చేయవచ్చు.రాత్రి భోజనం చేసిన వెంటనే స్నానం చేయకూడదట. అలా చేయడం వల్ల జీర్ణక్రియ సమస్యలు వస్తాయట. వాస్తవానికి, రాత్రి భోజనం తర్వాత మన శరీర జీర్ణక్రియకు చురుకుగా అవుతుందట. ఈ సమయంలో స్నానం చేయడం వల్ల ఈ జీర్ణక్రియ ప్రక్రియ ప్రభావితం అవుతుందట. ప్రజలు రాత్రి భోజనానికి , నిద్రించడానికి కనీసం 1-2 గంటల ముందు స్నానం చేయడం ఉత్తమం అంటున్నారు. మీకు ఏ రకమైన ఆరోగ్య సమస్యలు ఉన్నా.. రాత్రిపూట స్నానం చేయడం వల్ల మీ సమస్యలు పెరుగుతుంటే కచ్చితంగా వైద్యుడిని సంప్రదించండి. శరీరాన్ని వెచ్చగా ఉంటే బట్టలు ధరించడం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు. మీరు పిల్లలను బయటకు తీసుకువెళితే, వారి చెవులను కప్పేలా జాగ్రత్త పడండి.

# ఈ భాగాలకు నూనె రాయడం వల్ల రోగాలేవీ రావట..!




నూనెను చాలా మంది ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కొందరు నార్మల్ గా ఉపయోగిస్తే కొందరు రోజు కచ్చితంగా ఉపయోగిస్తుంటారు. మరి మీలో ఎంత మంది రోజు నూనెను ఉపయోగిస్తారు?ఏ అవయవాలకు ఉపయోగిస్తుంటారు. కొందరు తలకు కూడా వారానికి ఒకసారి అయినా నూనె పెట్టరు. కానీ కొందరు ప్రతి రోజు పెడుతుంటారు. ఇదెలా ఉంటే శరీరంలోని నాలుగు భాగాలకు మాత్రం కచ్చితంగా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు అంటున్నారు నిపుణులు.తలకు కచ్చితంగా నూనె రాయాలట. ఇలా రాయడం వల్ల మెదడు చల్లబడి మనసు ప్రశాంతంగా ఉంటుందట. ఇక మరొకరకంగా చూస్తే శరీరానికి కూడా నూనెను రాయాలి అంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల సంతోషకరమైన హార్మోన్లు విడుదల అవుతాయట. పడుకునేటప్పుడు మోకాళ్ళకు నూనె రాయాలి అంటారు నిపుణులు. ఇలా చేయడం వల్ల కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చుట. చేతులకు కూడా క్రమం తప్పకుండా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల చేతులు పొడిబారకుండా ఉంటాయట. గోళ్ల మీద కూడా నూనె రాయాలట. ఇలా చేయడం వల్ల తేమగా ఉంటూ గోళ్లు ఆరోగ్యంగా ఉంటాయట. ఇక చాలా మంది తలకు నూనెను మాత్రం క్రమం తప్పకుండా రాసుకుంటారు. కొందరు తలస్నానం చేసేకంటే ముందు రోజు నూనె పెట్టుకుంటారు. కానీ మొత్తం మీద నూనె రాసుకోవడం మాత్రం అలవాటు. గోళ్లకు, తలకు, చేతులకు, మోకాళ్లకు నూనె మాత్రం రాస్తూనే ఉండాలి అంటున్నారు నిపుణులు.

# టీ తాగడం వల్ల నల్లగా మారుతారా?



టీని ఇష్టపడని వారు ఎవరు ఉంటారు. టీ అంటే అందరికీ ఇష్టమే. ఆఫీసులో ఉన్నా ఇంట్లో ఉన్నా టీ మాత్రం ఉదయం సాయంత్రం ఓ సిప్ పడాల్సిందే అంటారు చాలా మంది.మరి టీ తాగడం వల్ల కొందరు రంగు మారుతారు అనుకుంటారు. నిజంగానే టీ తాగితే కలర్ మారుతారా? నల్లగా అవుతారా అనే వివరాలు తెలుసుకుందాం. కొందరు దీనిని నిజం అని అంగీకరిస్తే.. మరికొందరు దీనిని పుకారు అంటారు. మీరు కూడా ఈ విషయంలో అయోమయంలో ఉన్నట్లయితే, ఈ రోజు ఆరోగ్య నిపుణులు ఏమని చెప్పారో ఓ సారి లుక్ వేయండి. టీ తాగడానికి ప్రజల ఛాయతో ఎలాంటి సంబంధం లేదని అంటున్నారు నిపుణులు. టీ తాగడం వల్ల నల్లగా మారుతారు అనడం కేవలం అపోహ మాత్రమేనట. ఈ విషయంలో సందేహం అవసరం లేదు అంటున్నారు. వ్యక్తుల చర్మ రంగు వారి జన్యుపరమైన కారకాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. మీరు ఎంత టీ తాగినా అది మీ ఛాయపై ప్రభావం చూపదు అని తేల్చి చెప్పారు. చాలా వేడిగా ఉన్న టీ తాగడం వల్ల కొన్నిసార్లు పెదవులపై పిగ్మెంటేషన్ ఏర్పడవచ్చు, కానీ టీ పెదవుల రంగును మార్చదు.టీని అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో యాంటీఆక్సిడెంట్ల లోపం ఏర్పడుతుందని.. అందుకే పరిమితిగా మాత్రమే టీ తాగాలి అని సలహా ఇస్తున్నారు. కొందరు స్కిన్ కలర్ ఫెయిర్ గా ఉండేలా ట్రీట్ మెంట్ తీసుకుంటారు, అయినా కూడా స్కిన్ కలర్ శాశ్వతంగా మార్చుకోలేకపోతారు. కొంత సమయం తరువాత, చర్మం దాని సహజ రూపానికి తిరిగి వస్తుంటుంది. వేసవిలో చర్మం ఆరోగ్యంగా ఉండాలంటే, ప్రజలు తగిన మోతాదులో నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుకోవాలి.



అదిరే ఒంపు సొంపులతో మనసు దోచేస్తున్న శ్రేయా చౌదరి

# 'డబుల్ ఇస్మార్ట్' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్




టాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లో డబుల్ ఇస్మార్ట్ ఒకటి. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కాంబోలో ఈ సినిమా వస్తుండగా.. ఈ ఇద్దరి కలయిలకలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా ఈ చిత్రం వస్తుంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం ముంబైలో శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. పూరీ ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్ ప్లాన్ చేశాడని.. ఈ సీన్ కోసం ఏకంగా రూ.7 కోట్లు పెడుతున్నాడని టాక్. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. మే 15న రామ్ పోతినేని బర్త్‌డే ఉండగా.. ఆ రోజు ఫస్ట్ సింగిల్ మాకి కిరికిరి అనే సాంగ్‌ను విడుదల చేయనున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.


# పవన్ కళ్యాణ్‌కు మద్దతు తెలిపిన 'సలార్' హీరోయిన్





ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పిఠాపురం నియోజకవర్గం నుంచి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే పవన్ కళ్యాణ్ మద్దతుగా టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులతో పాటు అగ్ర నటులు మెగాస్టార్ చిరంజీవి, నాని, అల్లు అర్జున్‌లు మద్దతు తెలిపారు. ఈ క్రమంలోనే తాజాగా సలార్ బ్యూటీ శ్రియ రెడ్డి పవన్ కళ్యాణ్‌కు మద్దతు తెలిపింది. అసెంబ్లీ ఎన్నికలలో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని శ్రియ రెడ్డి ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.

# ప్రభాస్ 'కల్కి' సినిమాకు ఎన్నికల ఎఫెక్ట్.. దర్శకుడితో నిర్మాత పోస్ట్ వైరల్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కల్కి 2898 ఏడీ' సినిమాకు ఎన్నికల ఎఫెక్ట్ తాకింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మే 13న పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. అయితే ఈ ఎన్నికల కోసం తన సిబ్బంది అంతా ఊర్లకి వెళ్లారని ఈ ఎఫెక్ట్ 'కల్కి' మూవీ సీజీ వర్క్‌పై పడిందని నిర్మాత స్వప్నదత్ ఒక పోస్ట్ పెట్టింది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ తో కలిసి ఉన్న ఫొటోను స్వప్న దత్ షేర్ చేసింది. ఇందులో వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణని ఫొటో మీదా రాసుకొచ్చింది. మన సినిమాకి సీజీ వర్క్ చేస్తున్న వారంతా హైదరాబాద్ నుంచి ఎలక్షన్స్ కి వెళ్లిపోయారు అని నాగ్ అశ్విన్ అనగా.. మరి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారంటా అని స్వప్న అడిగింది. నాకెందుకండి, నా సీజీ షాట్స్ ఎప్పుడు వస్తాయో నాకు కావాలి కానీ అంటూ సమాధానమిచ్చినట్టు పోస్ట్ చేసింది స్వప్న. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే, దిశా పటానీ, పశుపతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం.. మారుతీతో ఇఫ్కో ఒప్పందం



వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం సత్ఫలితాలిస్తున్న తరుణంలో భారత ఎరువుల కర్మాగార సహకార సంస్థ (ఇఫ్కో) ఏపీ, తెలంగాణ రైతాంగానికి తీపి కబురు అందించింది. రెండు రాష్ట్రాల్లో 5 లక్షల ఎకరాల్లో డ్రోన్ స్ప్రే చేసేందుకు మారుతీ డ్రోన్స్ కంపెనీతో భారీ ఒప్పందం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంపుదల చేసేందుకు వీలుగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఇఫ్కో ప్రకటించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో మారుతీ డ్రోన్స్ సహ వ్యవస్థపాకుడు సంజీవ్ కష్యప్, ఇఫ్కో ఐటీ సర్వీసెస్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్‌లు రాతపూర్వక ఒప్పందం కుదిరింది. రెండు సంస్థల మధ్య కుదిరిన ఈ వ్యూహాత్మక ఒప్పందంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని వ్యవసాయరంగంలో సరికొత్త సాంకేతి విప్లవానికి బీజం పడుతుందని ఈ సందర్భంగా ఇఫ్కో వెల్లడించింది. ఈ ఒప్పందం ప్రకారం వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు ఇఫ్కో ఎంపిక చేసిన భూముల్లో మారుతీ డ్రోన్స్ సంస్థ డ్రోన్ సాంకేతికతలను ఉపయోగిస్తుంది. డ్రోన్ల ద్వారా ప్రస్తుతం అందుబాటు-లోకి వచ్చిన అన్నివ్యవసాయపనులను చేపడుతుంది. డ్రోన్లను కొనుగోలు చేయాలనుకునే రైతు సంఘాలకు ప్రభుత్వం నుంచి రాయితీలు అందించనున్నట్టు ఇఫ్కో ప్రకటించింది. ఒక ఎకరం విస్తీర్ణాన్ని యూనిట్‌గా తీసుకుని అతి స్వల్ప వ్యయంతో రైతులకు డ్రోన్ సేవలను అందించనుంది. గ్రామీణ వ్యవసాయ పారిశ్రామికవేత్తలకు క్షేత్రస్థాయిలో ఈ ఒప్పందం ద్వారా భాగస్వామ్యం కల్పించనున్నట్టు ఇఫ్కో వెల్లడించింది. రైతులు, డ్రోన్ యజమానులతో పాటు సర్వీస్ ప్రొవైడర్లు వ్యవసాయ భూమిలో పురుగుమందులను డ్రోన్ల ద్వారా స్ప్రే చేయించేందుకు మారుతీ డ్రోన్స్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఇఫ్కో కోరింది. ఈ సందర్భంగా మారుతీ డ్రోన్స్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నూటికి నూరు శాతం పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా సేవలందించనున్నట్టు తెలిపారు. రైతులకు పురుగుమందుల స్ప్రేతో సంబంధం లేకుండా చేయటం ద్వారా వారి ఆరోగ్య పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తున్నాం.. ఇఫ్కోతో 5 లక్షల ఎకరాల వ్యవసాయ భూమిలో సేవలందించేందుకు కుదుర్చుకున్న ఈ ఒప్పందం రెండు తెలుగు రాష్ట్రాల్లో సుస్థిర వ్యవసాయానికి బాటలు వేస్తుందని వెల్లడించారు.

# అక్షయ తృతీయ పండుగ వేళ తగ్గిన బంగారం ధరలు.....



అక్షయ తృతీయ పండుగ వేళ బంగారం ధరలు తగ్గి గుడ్ న్యూస్ చెప్పాయి. కొన్ని రెండు రోజులుగా పెరిగిన బంగారం ధరలు తగ్గడంతో ఈరోజు బంగారం కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారం స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర 2310 డాలర్లుగా కొనసాగుతోంది. స్పాట్ సిల్వర్ ధర 26 డాలర్ల వద్ద నమోదవుతోంది. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..బులియన్ మార్కెట్ ప్రకారం.. మే10న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,150గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ. 72,160 గా ఉంది. మే 9న 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.. 66,250తో విక్రయించారు. 10 గ్రాముల బంగారానికి గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ. 100 తగ్గింది . దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.. న్యూఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,290 ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రూ. 72,300 గా నమోదైంది. ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 66,150 కొనసాగుతోంది. 24 క్యారెట్లు రూ. 72,150 పలుకుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 66,150 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 72,150తో విక్రయిస్తున్నారు. బెంగుళూరులో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 66,150 పలుకుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 72,150తో విక్రయిస్తున్నారు. హైదరాబాద్ లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 66,150తో విక్రయిస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాములకు రూ. 72,150తో విక్రయిస్తున్నారు. బంగారం ధరలు తగ్గినప్పటికీ వెండి ధరలు పెరిగాయి. శుక్రవారం ఓవరాల్ గా కిలో వెండి రూ. 85,200గా నమోదైంది. గురువారంతో పోలిస్తే శుక్రవారం రూ. 200 పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం న్యూ ఢిల్లీలో కిలో వెండి రూ. 85,200గా ఉంది. ముంబైలో రూ. 85,200, చెన్నైలో రూ. 88,700, బెంగుళూరులో 85,200, హైదరాబాద్ లో రూ. 88,700తో విక్రయిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో బంగారం స్పాట్ గోల్డ్ ఔన్స్ ధర 2310 డాలర్లుగా కొనసాగుతోంది. స్పాట్ సిల్వర్ ధర 26 డాలర్ల వద్ద నమోదవుతోంది. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం..బులియన్ మార్కెట్ ప్రకారం.. మే10న ఓవరాల్ గా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,150గా నమోదైంది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాములకు రూ. 72,160 గా ఉంది.

# రూ.7.30 లక్షల కోట్ల సంపద ఆవిరి..!




**ముంబయి :** దలాల్ స్ట్రీట్‌ను ఎన్నికల భయం పట్టుకుంది. ఫలితాలు బిజెపికి ఊహించిన విధంగా అనుకూలంగా ఉండవన్న అనుమానాలు మార్కెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. దీంతో గురువారం ఒక్కరోజూ 7.30 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ. 400 లక్షల కోట్ల నుంచి రూ. 393.73 లక్షల కోట్లకు పడిపోయింది. అన్ని మార్కెట్ సూచీలు రోజంతా నష్టాల వైపే పరుగులు తీశాయి. లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లను సాధించడమే లక్ష్యమని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నినాదంతోనే బిజెపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించింది. పదిసంవత్సరాల పదవీ కాలంలో నరేంద్రమోడీ పెద్దఎత్తున కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో మోడీ అండ్‌కో ప్రచారానికి కార్పొరేట్ లోకం సానుకూలంగా స్పందించింది. కార్పొరేట్ మీడియాలో ఇప్పటికీ ఆ ప్రచారమే హోరెత్తుతోంది. అయితే, ఒక్కో విడత పోలింగ్ ప్రక్రియ ముగిసే కొద్దీ మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వానికి అంత సీన్ లేదన్న విషయం స్పష్టమౌతూ వచ్చింది. ఇప్పటివరకు మూడు విడతలుగా జరిగిన పోలింగ్ ప్రక్రియలో బిజెపికి ఎదురుగాలి వీచిందన్నది పరిశీలకుల అంచనా! దీనికి తగ్గట్టుగానే ప్రధానమంత్రి ప్రచారశైలి కూడా మారుతూ వచ్చింది. సోమవారం జరగనున్న పోలింగ్‌లోనూ బిజెపికి ఆశించినన్ని సీట్లు దక్కడం కష్టమని ఇప్పటికే తేలిపోయింది ఈ ప్రభావం దలాల్ స్ట్రీట్‌పై పడింది. సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ షేర్లు మినహా మిగిలిన అన్ని స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎల్‌అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఏషియన్ పెయింట్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తదితర షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఆటో మినహా అన్ని రంగాలు క్షీణించాయి. ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు 3.2 శాతం నష్టపోయాయి. మెటల్ 2.9 శాతం, ఎఫ్‌ఎంసిజి 2.5 శాతం దిగజారాయి. ఫార్మా, రియాల్టీ సూచీలు 2శాతం చొప్పున పతనమయ్యాయి. దీంతో బిఎస్ఇ సెన్సెక్స్ 1062 పాయింట్లు పసతనమైంది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 345 పాయింట్లు కోల్పోయింది. బిజెపి ఊహించిన విధంగా ఫలితాలు సాధించలేదన్న భయమే మార్కెట్ అస్థిరతకు కారణమని ఐఎఫ్ఎ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అభిషేక్ గోయెంకా రాయిటర్స్‌తో తెలిపారు.

# అదరగొట్టిన ఎస్‌బిఐ




**న్యూఢిల్లీ :** దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ఎస్‌బిఐ, పిఎన్‌బిలు బంఫర్ ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 24 శాతం వృద్ధితో రూ. 20,698.35 కోట్ల నికర లాభాలు సాధించింది. అధిక నికర వడ్డీ ఆదాయం, మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ. 16,694.5 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలోని రూ. 9,163.93కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో 125 శాతం వృద్ధిని కనబర్చింది. 202324 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ నికర లాభాలు 21.59 శాతం పెరిగి రూ. 61,077 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3 శాతం పెరిగి రూ. 41,656 కోట్లుగా ప్రకటించింది. 2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ ఈక్విటీ షేర్‌పై రూ. 13.70 డివిడెండ్‌ను అందించడానికి ఎస్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపింది. మే 22 వరకు స్టాక్స్ కలిగి న వాటాదారులకు జూన్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన మార్చి త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ. 1,609.78 కోట్ల కేటాయింపులు చేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ. 3,315.7 కోట్ల కేటాయింపులు జరిపింది. క్రితం క్యూ4 ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ)లు రూ. 2.24 శాతానికి తగ్గాయి. గతేడాది మార్చి ముగింపు నాటికి 2.78శాతంగా జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం నుంచి 0.57 శాతానికి పరిమితమయ్యాయి. ఏడాదికేడాదితో పోల్చితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల జారీ 15.24 శాతం పెరిగి రూ. 37.67 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ అడ్వాన్స్‌ల్లో 16.26 శాతం వృద్ధి చోటు చేసుకుంది. రిటైల్ పర్సనల్ అడ్వాన్స్‌లు, కార్పొరేట్ రుణాల్లో వరుసగా 14.68 శాతం, 16.17 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 11.13 శాతం వృద్ధితో రూ. 49.16 లక్షల కోట్లకు చేరాయి. గురువారం బిఎస్ఇలో ఎస్‌బిఐ షేర్ 1.14 శాతం పెరిగి రూ. 819.65 వద్ద ముగిసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ. 16,694.5 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలోని రూ. 9,163.93కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో 125 శాతం వృద్ధిని కనబర్చింది. 202324 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ నికర లాభాలు 21.59 శాతం పెరిగి రూ. 61,077 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3 శాతం పెరిగి రూ. 41,656 కోట్లుగా ప్రకటించింది.

# రాష్ట్రంలో పెట్టుబడులకు బ్రేక్



**హైదరాబాద్ :** పెట్టుబడుల సాధనలో గత పదేండ్లు దేశానికే తలమానికంగా నిలిచిన తెలంగాణలో ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా బ్రేకులు వేసినట్టు కొత్త పెట్టుబడులు ఆగిపోవడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఖరారైన పెట్టుబడులు సైతం క్రమంగా వెనక్కు మళ్లిపోతున్నాయి. ప్రభుత్వం అమలుచేసే విధానాల ఆధారంగానే పెట్టుబడులు వస్తాయి. వరంగల్‌లో పరిశ్రమను ఏర్పాటు చేసిన కిటెక్స్ కంపెనీయే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ. మన రాష్ట్రానికి రావడానికి ముందు ఈ కంపెనీ ప్రతినిధులు 8 రాష్ట్రాల అధికారులు, ముఖ్యమంత్రులతో చర్చలు జరిపారు. ఆ కంపెనీని శ్రీలంక కూడా ఆహ్వానించింది. అయినప్పటికీ తెలంగాణ పారిశ్రామిక విధానాలు, నాటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పనితీరు తదితర అంశాల దృష్ట్యా వరంగల్ వైపే మొగ్గింది. నాటి ప్రభుత్వ కృషే ఇందుకు కారణం.

# మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి కోసం ఈ 9 విషయాలు మీకు తెలుసా!




మ్యూచువల్ ఫండ్ పథకాలు ఒకేవిధమైన రాబడిని అందించవు. ఎందుకంటే మ్యూచువల్ ఫండ్ పథకాలు అనేక వర్గాలుగా విభజించారు. ఒక్కో స్కీమ్ పెట్టుబడి వివిధ కంపెనీలో చేస్తారు. ప్రతి స్కీమ్ పెట్టుబడి వ్యూహాన్ని కంపెనీ మ్యూచువల్ ఫండ్ మేనేజర్లు తయారు చేస్తారు. మ్యూచువల్ ఫండ్‌లు రెండు భాగాలను కలిగి ఉంటాయి.

ఈక్విటీ ఫండ్‌లు, డెట్ ఫండ్‌లు. ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్ విభాగంలో 11 రకాల ఈక్విటీ పథకాలు ఉన్నాయి. అయితే డెట్-ఆధారిత మ్యూచువల్ ఫండ్ విభాగంలో 16 రకాల పథకాలు ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం: మనలాంటి చాలా మంది వ్యక్తుల నుంచి డబ్బు సేకరించి ఒకే చోట డిపాజిట్ చేస్తారు. ఆపై పెట్టుబడిదారుల నుంచి సేకరించిన డబ్బు స్టాక్‌లు, బాండ్‌లు, మనీ మార్కెట్ సాధనాలు లేదా బంగారం , వెండి వంటి సెక్యూరిటీలలో పెట్టుబడి పెడుతుంది. మ్యూచువల్ ఫండ్‌లు అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలుచే నిర్వహిస్తారు. అనేక మ్యూచువల్ ఫండ్ పథకాలను అమలు చేస్తుంది. పెట్టుబడిదారులు పథకం పనితీరు ఆధారంగా లాభాలు లేదా నష్టాలు పొందుతారు పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టిన మొత్తానికి అనులోమానుపాతంలో వాటాను పొందుతారు.

**మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ఎక్కడ పెట్టాలి?:** ఈక్విటీ ఫండ్‌లు పెట్టుబడిదారుల నుంచి తీసుకున్న డబ్బును స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెడతాయి. డెట్ ఫండ్‌లు ట్రెజరీ బిల్లులు, కార్పొరేట్ బాండ్‌లు, ప్రభుత్వ సెక్యూరిటీల వంటి స్థిర ఆదాయ సాధనాల్లో పెట్టుబడి పెడతాయి. హైబ్రిడ్ ఫండ్ వర్గం కూడా ఉంది. ఇది ఈక్విటీ, డెట్ ఫండ్ల మిశ్రమం. మ్యూచువల్ ఫండ్లలో ఎలా పెట్టుబడి పెట్టాలి? మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో ఒకేసారి మొత్తం పెట్టుబడి పెట్టవచ్చు లేదా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ అంటే నెలవారీ పెట్టుబడి పెట్టవచ్చు.

# మైకులు బంద్....

## రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల ప్రచారం



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసింది. గత నెల రోజులుగా సాగుతున్న ప్రచారానికి శనివారం బ్రేక్ పడింది. మైక్‌లు బంద్ అయ్యాయి. ఎన్నికలకు 48 గంటల ముందు సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగించాలన్న ఇసి ఆదేశాల మేరకు, అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం ముగించాయి. రాష్ట్రంలో 144 సెక్షన్ విధించారు. సోమవారం(మే 13) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, వచ్చేనెల 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాల బరిలో 525 మంది అభ్యర్థులు ఉన్నారు. 51 మంది మహిళా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 ఇవిఎం యూనిట్లు సిద్ధం చేశారు.

లోక్‌సభ ఎన్నికల్లో అన్ని స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పోటీ చేస్తున్నాయి. అగ్రనేతలు, ముఖ్యనేతలతో పార్టీలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలు, బహిరంగ సభల్లో విస్తృతంగా ప్రచారాన్ని హోరెత్తించాయి. ప్రచార గడువు సాయంత్రంతో ముగియడంతో స్థానికేతరులు జిల్లాల నుంచి వెళ్లిపోవాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాలైన ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో, సాయంత్రం 4 గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ సెగ్మెంట్ పరిధిలో ప్రచారానికి బ్రేక్ పడింది. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్ నియోజకవర్గంలోని భూపాలపల్లి, మహబూబాబాద్ పరిధిలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పరిధిలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సాయంత్రం 4 గంటలకే ప్రచారనికి తెరపడింది.

**తప్పుడు ప్రచారంపై నిఘా**

ప్రచారం ముగియగానే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతుండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తంగా ఉంటోంది. ప్రలోభాలు, హింసాత్మక ఘటనలపై నిఘా పెంచామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, తప్పుడు ప్రచారంపై నిఘా కొనసాగుతోంది. అక్రమ మద్యం, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. సాయంత్రం 5 నుంచి ఈ నెల 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఇప్పటికే సీఈవో వికాస్‌రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీలో 144 సెక్షన్.. సైలెన్స్ పీరియడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఈసీ

ఏపీలో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సీఈవో ముఖేష్ కుమార్ వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.... పాలకొండ, కురుపాం, సాలూరులో సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లో 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ స్టార్ట్ అవుతుందని తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.. రాజకీయ ప్రచారం పూర్తిగా నిలిచిపోతుందన్నారు. రేపు ఉదయం నుంచి సాయంత్రం లోగా EVM మెషిన్లు పోలింగ్ కేంద్రాలకు చేరతాయి. ఉదయం 7 లోపు మాక్ పోలింగ్ పూర్తి చేసి పోలింగ్ ప్రారంభించాలి. పోలింగ్ స్టేషన్ లో ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే ఉండాలి. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం చేయకూడదు. జూన్ 1 వరకూ ఎగ్జిట్ పోల్ చేయకూడదు అని తెలిపారు. రాష్ట్రంలో 10,30,000 మంది యువ ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాల్లోకి ఫోన్లకు అనుమతి లేదని వివరించారు. ఇక, 46,389 పోలింగ్ స్టేషన్ లలో 12,438 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, 34,651 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు.




# వరుణ్ గాంధీకి బిజెపి టికెట్ ఎందుకు ఇవ్వలేదంటే

లక్నో: ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లోక్ సభ టికెట్ ను వరుణ్ గాంధీకి బిజెపి ఇవ్వకపోవడంపై మేనకా గాంధీ నోరు విప్పారు. వరుణ్ గాంధీ రచనల వల్లే టికెట్ ఇవ్వలేదన్నారు. ఆ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి వరుణ్ గాంధీకి ఎలాంటి టికెట్ అక్కరలేదని కూడా ఆమె అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ లోని సుల్తాన్ పూర్ లోక్ సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేనకా గాంధీ శనివారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. "నా తరఫున సుల్తాన్ పూర్ లో ఎన్నికల ప్రచారం చేయాలని వరుణ్ గాంధీ భావిస్తున్నారు. కానీ దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు" అన్నారు. అయోధ్య రామ మందిరం సుల్తాన్ పూర్ కు దగ్గరలోనే ఉన్నప్పటికీ పెద్దగా ప్రాధాన్యత ఉందని అన్నారు. " ఎన్ డిఏ కూటమికి 400పైగా సీట్లు, బిజెపికి 370కి పైగా సీట్లు దక్కుతాయా?" అని అడిగిన ప్రశ్నకు "అలాగే జరుగుతుందేమో... లేకుంటే వారెందుకలా అంటారు" అని వ్యాఖ్యానించారు. మేనకా గాంధీ పోటీ చేస్తున్న సుల్తాన్ పూర్ సీటుకు మే 25న పోలింగ్ జరుగబోతున్నది. ఆమె పై సమాజ్ వాదీ పార్టీ నేత రామ్ బుల్ నిషాద్ పోటీ చేస్తున్నారు.



# కరీంనగర్ లో కాంగ్రెస్ దే గెలుపు: పొన్నం ప్రభాకర్

కరీంనగర్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ప్రదర్శన తీశారు. గీతాభవన్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలీ నగరంలోని ప్రధాన కూడళ్ళ మీదుగా కొనసాగింది. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని తెలియజేశారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ...నిరంతరం ప్రజలకు సేవ సేయడం తన కర్తవ్యమన్నారు. ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. వేలాది మంది కార్యకర్తలు తరలి వచ్చారు. ఎమ్మెల్సీ కోదండరామ్ మాట్లాడుతూ... కరీంనగర్ ఎంపీగా రాజేందర్ రావును అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు దేశంలో ప్రధాని ఎవరు ఉండాలనే దాని కోసం జరుగుతున్నాయని, దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ఎదురు చూస్తున్నారన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జనంతో తెలంగాణ చౌరస్తా కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ చుక్కలు చూపిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్.. ఒక్కో టికెట్‌పై అదనంగా 1500 వసూలు!

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. మరికొద్ది గంటల్లో పోలింగ్ జరగనుండటంతో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి ఏపీ, తెలంగాణ ప్రజలు సొంతూళ్లకు వెళ్తున్నారు. ఉపాధి, ఇతరత్రా అవసరాల కోసం సొంతూళ్లను వదిలి నగరానికి వచ్చిన ప్రజలు ఓటేసేందుకు ఊళ్లకు బయల్దేరారు. ముఖ్యంగా ఏపీకి వెళ్తునన ప్రయాణికులతో రైళ్లు, బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. వారం రోజుల పాటు రిజర్వేషన్లు ఫుల్ అయిపోయాయి. దీంతో కొంతమంది ప్రజలు సొంత వాహనాల్లో ఏపీకి బయల్దేరారు. ఈ క్రమంలో హైదరాబాద్ – విజయవాడ రహదారి వాహనాలతో నిండిపోయింది. టోల్‌గేట్ల దగ్గర వందలాది వాహనాలు బారులు తీరాయి. ఎన్నికల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ ఆర్టీసీ సైతం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. కానీ ప్రయాణికుల తాకిడి ఎక్కువగా ఉండటంతో అవన్నీ నిండిపోతున్నాయి. దీంతో చేసేదేమీ లేక చాలామంది ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు టావెల్స్ రెచ్చిపోతున్నాయి. అడ్డగోలుగా ఛార్జీలను వసూలు చేస్తున్నాయి. సాధారణ ఛార్జీల మీద అదనంగా రూ.1500 వరకు వసూలు చేస్తున్నారు. అదే ఏసీ బస్సుల్లో అయితే అదనంగా మూడు వేల వరకు వసూలు చేస్తున్నారు.



# అఫ్గాన్‌లో భారీ వరదలు... 200 మంది మృతి

కాబూల్ : అఫ్గానిస్థాన్ లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. దాంతో దిగువ ప్రాంతాలకు వరద నీరు పోటెత్తింది. బఘ్లాన్ ప్రావిన్స్‌లో దాదాపు 200 మంది ప్రాణాలు కోల్పోయారని ఐరాస వెల్లడించింది. ఈ విపత్తుతో పలు గృహాలు ధ్వంసమయ్యాయని తెలిపింది. దాంతో భారీ ఆస్తి నష్టం సంభవించింది. ఈ వర్షాలకు ఉత్తర అఫ్గానిస్థాన్ తీవ్రంగా ప్రభావితమైందని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. శుక్రవారం రాత్రి వరకు 62 మంది మృతి చెందారని తెలిపారు. బదాక్షన్, బఘ్లాన్, ఘోర్, హెరాత్ ప్రావిన్సులు దారుణంగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.



# హోరెత్తిన తెలంగాణం!

## ప్రచారానికి వచ్చిన మహామహులు

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. ఇప్పటికే రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మైకులు మూగపోయాయి. మిగిలిన 106 నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగియనుంది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ నియోజకవర్గాలతోపాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నికకు ఏర్పాట్లు జరిగాయి.

**17లోక్‌సభ స్థానాలు.. 625 మంది అభ్యర్థులు**

నాలుగో విడతలో భాగంగా జరిగే పోలింగ్‌లో తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాల్లో 625 మంది రంగంలో ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి అత్యధికంగా 45 మంది బరిలో ఉన్నారు. ఆ తర్వాత మెదక్ నుంచి 44 మంది.. చేవెళ్ల నుంచి 43మంది బరిలో ఉన్నారు. పెద్దపల్లి నుంచి 42, కరీంనగర్ నుంచి 28, నిజామాబాద్ నుంచి 29, మహబూబ్ నగర్ నుంచి 31, నాగర్ కర్నూల్ నుంచి 19, నల్గొండ నుంచి 22, భువనగిరి నుంచి 39, వరంగల్ 40, మహబూబాబాద్ 23, ఖమ్మం నుంచి 35, హైదరాబాద్ లోక్ సభ సీటు నుంచి 30, మల్కాజ్‌గిరి 22, జహీరాబాద్ నుంచి 19, ఆదిలాబాద్‌లో అతి తక్కువగా 12 మంది బరిలో ఉన్నారు. 17లోక్ సభ సీట్లలో ఆదిలాబాద్, మహబూబాబాద్ ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాలు.. కాగా, అన్ని స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేస్తున్నాయి. ఎంఐఎం ఒక్క హైదరాబాద్‌లోనే పోటీలో ఉంది.

**కాంగ్రెస్ తరుపున అగ్రనేతలు..**

ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ముఖ్యమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కేంద్రంగానే కొనసాగింది.. 57 రోజుల పాటు సాగిన ప్రచారంలో రేవంత్ ఏకంగా అన్ని లోక్ సభ స్థానాలలో ప్రచారం నిర్వహించారు.. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్‌తో హోరేత్తించారు.. మొత్తం ఆయన 47 సభలలో పాల్గొనడం విశేషం.. ఇక రాహుల్ గాంధీ, ప్రియాంకా సైతం నాలుగు సార్లు ప్రచారానికి వచ్చారు. చివరి రోజున ప్రియాంకా , రేవంత్ రెడ్డి లు పటాన్ చెరు, తాండూరు, కామారెడ్డిలో ప్రచారం నిర్వహించి ప్రచారానికి ముగింపు ఇచ్చారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సైతం ప్రచారంలో పాలుపంచుకున్నారు.



**మోదీ, అమిత్ షా ప్రచారం**

తెలంగాణలో స్థానిక నేతలకు మద్దతుగా స్వయంగా మోదీ, అమిత్ షా రంగంలోకి దిగారు. కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ ముఖ్యమంత్రులు ప్రచారపర్వంలో పాల్గొన్నారు.. 14 రోజుల్లో మోదీ ఏకంగా 12 సభల్లో పాల్గొవడం విశేషం. హైదరాబాద్‌లో శుక్రవారం రోడ్ షో నిర్వహించి నేతలలో జోష్ నింపారు.. ఇక చివరి రోజు అమిత్ షా వికారబాద్, వనపర్తి సభలలో ప్రసంగించి ప్రచార ఘట్టానికి స్వస్తి పలికారు.

**ఉద్యమనేత కేసీఆర్ పోరుబాట..**

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని మరిచిపోయేలా.. లోక్‌సభలో అత్యధిక సీట్లు గెలవాలని లక్ష్యంగా నిర్ణయించుకున్న బీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ఉధృతంగా నిర్వహించింది. ఉద్యమనేత కేసీఆర్ పోరుబాట పేరుతో ఏకంగా 17 రోజుల పాటు బస్సు యాత్ర చేశారు. రోజుకు రెండు లేదా మూడు చోట్ల రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించి పార్టీలో జోష్ నింపారు. ఇక.. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మరో ముఖ్య నేత హరీశ్‌రావు ప్రచార బాధ్యతలను పంచుకున్నారు. ఈ ఇద్దరు కలిసి 80కి పైగా మీటింగ్‌లలో పాల్గొని నేతలలో ఉత్తేజం నింపారు.

**లక్షకుపైగా ఈవీఎంలు**

ప్రచార పర్వానికి తెరపడటంతో పోలింగ్ ప్రక్రియకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. 13న ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరగనుంది. రాష్ట్రంలోని మొత్తం 3.32 కోట్ల మంది ఓటర్ల కోసం 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 బ్యాలెట్ యూనిట్లు, 50,135 వీవీప్యాట్‌లు, 44,906 కంట్రోల్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 50 మంది మహిళలు సహా మొత్తం 625మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com